జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :252 పేజీలు 8 వెల : 5 బుధవారం 04 జూన్ 2025






# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్

**పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష**

అమరావతి: త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు సిఎం చంద్రబాబునాయుడు చెప్పారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు- వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.

# లష్కరే ముసుగుకు చైనా రక్షణ

చైనా అండతోనే టిఆర్ఎఫ్ పేరు తప్పింపు

అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్


2లో..

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

రైతులను దగా చేసిన ధరణి పోర్టల్

అత్యంత పారదర్శకంగా భూభారతి

కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

రూ. 48.00 కోట్లు కేటాయింపు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి


2లో..

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం


2లో..

**కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి**
**నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం**
**చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది**
**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది**
**రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి**
**తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు**

ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది.


2లో..

నేరగాళ్లకు మాజీ సీఎం జగన్
# పరామర్శలా
దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ

ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు


2లో..

# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు


హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం

తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2లో..


2లో..

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్

# నేడు జాగృతి మహాధర్నా

కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు


2లో..

ఉదయం

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

గుంటూరు: కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైస్సార్సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధింపు హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గొడవ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాత ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యవహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

# నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా

**అమరావతి:** నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మరి తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణంరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షలు మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు.ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు- ఇస్తోందని.. ఇందులో రూ. 2000 కోట్లు- రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్యా లభిస్తుందని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ- ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పిటీ-షన్ కమిటీ- ఒక్కసారి కూడా సమావేశం కాలేదని అన్నారు. రేషన్ అవసరం లేకపోతే ఆ మేరకు నగదు బదిలీపై చర్చిస్తున్నామని తెలిపారు. కోటి 46 లక్షల రేషన్ కార్డులకు నగదు ఇస్తే ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇస్తే ధాన్యం కొనరా అని అడిగారు. రేషన్ షాప్‌లో రేషన్ మాత్రమే కాకుండా అన్ని ప్రొవిజన్‌లు ఉండేలా చూసే ఆలోచన కూడా ఉందని అన్నారు. ఇప్పుడు అవసరం ఉన్న వారికి రేషన్ ఇంటి డెలివరీ అవుతుందని రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు.

# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

**హైదరాబాద్:** నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 , అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, -టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి నేత కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రి తెలిపారు.

# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు



హైదరాబాద్: తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్



**హైదరాబాద్:** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువుకోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేధోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీ-ఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

హైదరాబాద్: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్బంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

**ఖమ్మం:** రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు.

# లష్కరే ముసుగుకు చైనా రక్షణ



న్యూఢిలీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను టీఆర్ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ-కి టీ-ఆర్ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ-ఆర్ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు- చేసిన టీఆర్ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్ఎస్‌సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ-ఆర్ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు.

# మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లుగా వీర నారీ మణులు

**దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం**

**వీర నారీ మణుల కుటుంబాలకు వీర రత్న ఫౌండేషన్ సేవలు**

**వి. వెంకటరెడ్డి, డైరెక్టర్, రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్**

కర్ణాటక రాష్ట్రంలో దేశ రక్షణలో సైనిక కల్నల్ చనిపోవటం స్ఫూర్తిగా తీసుకొని వారి కుటుంబాలకు ఆదరణ కల్పించేందుకు వీర రత్న ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో వీర నారీ మణులను చైతన్యవంతులను చేసే అవగాహన కార్యక్రమాన్ని కర్ణాటకకు చెందిన వీర రత్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గ్రాండ్ మినర్వ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి వీర నారీ మణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలే వీర నారీ మణులు అని వారిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారి కుటుంబాలకు మేమున్నామని ఆదరణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు కావాల్సిన వనరులను అందించి, వారి కుటుంబాల్లోని వీర నారీ మణులను మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తీర్చిదిద్ది, వారి కుటుంబాలకు ఆసరాగా నిలచేందుకు వీర రత్న ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు ఆంధ్రపదేశ్ లోను వారి సేవలను విస్తరించే విధంగా వీర నారీ మణులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక రాష్ట్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దేశ సరిహద్దుల్లో దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలను ఆదుకుంటూ వారు ఏ విధంగా ఆర్థికంగా, కుటుంబ పరంగా ముందుకు వెళ్లాలో సలహాలు సూచనలు ఇస్తూ వారిని మరింత దృడంగా తయారు చేయడమే లక్ష్యంగా సైనిక సంక్షేమ కార్యాలయం పనిచేస్తుందన్నారు. ఆంధ్రపదేశ్ లో కూడా ఈ ఫౌండేషన్ యొక్క సేవలు వీర నారీ మహిళలకు ఉపయోగపడే విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సహకారాన్ని అందిస్తుండగా ఇప్పుడు ఆ మొత్తాన్ని 50 లక్షల వరకు పెంచడం అభినందించదగిన విషయం అన్నారు. అంతేకాకుండా 300 గజాల ఇళ్ల స్థలం, రెండున్నర ఎకరాల మాగాణి లేదా ఐదు ఎకరాల మెట్ట భూమిని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించామని, పెండింగ్ కేసులు ఏమీ లేవన్నారు. సైనికుల పిల్లల చదువు, ఆరోగ్యం మరియు ఇతర విషయాల్లో సహాయ, సహకారాలు అందిస్తున్నామన్నారు. ఇటీవల నాబర్డ్ తో కలిసి మేనేజ్ అనే ప్రోగ్రాం ద్వారా నారీమణులకు వివిధ కోర్సుల్లో శిక్షణను అందిస్తున్నా మన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారు ఆసక్తి మరియు నైపుణ్యాలతో వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారన్నారు. దేశ రక్షణలో అమరులైన కుటుంబాలకు నుంచి మహిళా పోలీసులుగా 25 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వీర నారీ మణులకు అవకాశాలు కల్పించారన్నారు. పెళ్లి అయిన వారు, పిల్లలు ఉన్నవారు కూడా ఈ పోస్టులకు అర్హులే అని అన్నారు. ఇప్పటి వరకు 13 మంది ఈ పోస్టులకు అప్లై చేసుకున్నారన్నారు. వీర రత్న ఫౌండేషన్ సీఈవో అర్చన చక్రవర్తి మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర, మరియు గుజరాత్ రాష్ట్రాలలో వీర నారీ మణుల కుటుంబాలకు మా ఫౌండేషన్ ద్వార సేవలు అందిస్తున్నామని, దేశ వ్యాప్తంగా వారి సేవలు విస్తరించి అందరికీ తోడ్పాటును అందించేలా చేయాలను కుంటున్నామన్నారు. ఆంధ్రపదేశ్ లో వారి సేవలను అందించడానికి, సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు ఆహ్వానించడం ఆనందించదగిన

విషయం అన్నారు. సరిహద్దుల్లో చనిపోయిన సైనికుల కుటుంబాల పిల్లలకు వారి చదువు విషయంలో, ఆరోగ్యం, తదితర విషయాల్లో తమ సేవలు అందిస్తామన్నారు. పలు అంశాలు, వృత్తులు మరియు నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి వారు జీవితాల్లో ఆర్థికంగా, మానసికంగా స్థిరపడే విధంగా తోడ్పాటునందిస్తామన్నారు. మా సంస్థ తరఫున సైనిక మెమోరియల్ అవార్డ్స్ పేరు మీద వారు చదివిన స్కూల్స్ లో వీర నారీ మణుల చేతుల మీదుగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ శివ ప్రసాద్, జిల్లా అధికారులు, వీర రత్న ఫౌండేషన్ సిబ్బంది మరియు వివిధ జిల్లాల నుంచి దేశ సరిహద్దుల్లో మరణించిన జవాన్ల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు..

# 5వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టండి

**టెలికాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల, జూన్, 03 :-**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. 489 గ్రామ పంచాయతీల్లో ప్రతి గ్రామ పంచాయతీలో 200 నుండి 250 మొక్కల చొప్పున లక్ష మొక్కలను నాటాలన్నారు. ఐదు మున్సిపాలిటీల పరిధిల్లో 30వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి పాఠశాలకు 30 మొక్కల చొప్పున 1300 ప్రభుత్వ పాఠశాలల్లో 39 వేల మొక్కలను నాటేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 21 ప్రభుత్వ కళాశాలల ఆవరణంలో 50 మొక్కల చొప్పున వెయ్యి మొక్కలు నాటించేందుకు చర్యలు తీసుకోవాలని డీవీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సాంఘిక సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో 5వేల మొక్కలు నాటేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ, మైనింగ్ శాఖలలో 15 వేల మొక్కలు నాటేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో 30 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర అనుబంధ రంగాల్లో కెనాల్ బండ్స్, పొలాల గట్ల మీద మొక్కలు పెంచేలా చూడాలన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డిఎఫ్ఓ లను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా హౌసింగ్ కాలనీలలో ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి 20వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో 10 వేల మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే పరిధిలో ఉన్న వసతి గృహాల్లో 5 వేల మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల ఆవరణలలో 75 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# వై.ఎస్ కుటుంబానికి ఇది అలవాటే...!?



ఆంధ్ర ప్రదేశ్

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తెనాలి పర్యటన వివాదాస్పదం అవుతోంది. ఇటీవల తెనాలిలో కొందరు రౌడీ షీటర్లను పోలీసులు బహిరంగంగా కొట్టారు. తమదైన శైలిలో వారు సదరు రౌడీలకు దండన విధించారు. అయితే...నలుగురు యువకులను పోలీసులు చితకబాదడాన్ని కూడా వారు వీడియోతీసి సోషల్ మీడియాలో పెట్టారు. పోలీసుల చర్యలను మెజార్టీ ప్రజలు ప్రశంసించగా వైకాపా అతి మేధావులు, వైకాపా నాయకులు కొందరు పోలీసుల చర్యలను తప్పుపడుతున్నారు. వాళ్ల సంగతి అలా ఉంచినా..మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆ యువకులను పోలీసులు కొట్టడాన్ని తప్పుపట్టడమే కాకుండా వారిని పరామర్శించడానికి తెనాలి యాత్రచేయబోతున్నారు. అయితే..ఈ పర్యటనపై పలువర్గాల నుంచి విమర్శలు వస్తున్నాయి. దొంగతనాలు, దౌర్జన్యాలు, అరాచకాలకు పాల్పడుతున్న రౌడీలను మాజీ ముఖ్యమంత్రి వెనకేసుకువస్తారా..ఈయనెలా ముఖ్యమంత్రిగా పనిచేశారంటూ సోషల్ మీడియాలో జగన్ పర్యటనపై పుఃఖాను పుఃఖానాలుగా జగన్‌కు వ్యతిరేకంగా కామెంట్లు పెడుతున్నారు. ఆశ్చర్యకరంగా వైకాపాను సమర్థించే కొన్నిసోషల్ మీడియా ఛానెల్ కూడా జగన్ చర్యలను తప్పుపడుతోంది. జగన్‌ను అడ్డగోలుగా వెనకేసుకొచ్చే ఎపిఫ్రైడ్ అనే ఛానెల్ జగన్ పర్యటపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ ఛానెల్ నిత్యం జగన్ భజన చేస్తుంటుంది. జగన్ ఏమి చేసినా..ఈ ఛానెల్ నిర్వాహకుడు రామ్‌నాథ్‌కు మహదానందంగా ఉంటుంది. అటువంటి ఆయన కూడా ఇప్పుడు తెనాలి పర్యటనను తప్పుపడుతున్నారు. ఈయనొక్కరే కాదు..చాలా మంది వైకాపా సోషల్‌మీడియా కార్యకర్తలు, పార్టీ నాయకులు, పార్టీ సానుభూతిపరులు కూడా ఈ పర్యటనను తప్పుపడుతున్నారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్నవాళు ఎస్సీలు, మైనార్టీలు అయితే..వారికి వత్తాసు పలుకుతారా..? వారి గత చరిత్ర తెలిసి కూడా వారికి మద్దతు ఏమిటి..? అంటూ కొందరు పోస్టులు పెడుతున్నారు. ఇలా చేసే 11 సీట్లకు పరిమితం అయ్యారని నిష్టూరాలడుతున్నారు. ఇప్పటికే పార్టీకి రౌడీ పార్టీ అనే ముద్ర ఉందని, ఇప్పుడు దాన్ని అధికారికంగా నిజం చేస్తున్నారని కూడా వారు వాపోతున్నారు. రౌడీలకు, ఖూనీకోరులకు మద్దతు ఇచ్చే..ఈ పరిస్థితి వచ్చిందని, జగన్ ఇలా ఉంటే వచ్చే ఎన్నికల్లో ఆ 11 కూడా రావని ఆయన సానుభూతిపరులు ఆవేదన చెందుతున్నారు. అయితే..ఎవరు ఏమి అన్నా..జగన్ మాత్రం రేపు తెనాలి పర్యటనకు వెళతారని ఈ పార్టీ నాయకులుచెబుతున్నారు. కాగా..రౌడీలకు, ఖూనీకోరులకు వై.ఎస్ కుటుంబం మొదటి నుంచి మద్దతు ఇస్తూనే ఉంటుంది. గతంలో జగన్ తండ్రి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఓ హత్య కేసులో జైలు శిక్ష అనుభవిస్తోన్న గౌరు వెంకటరెడ్డిని జైలులో కలిశారు. ఇది అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ఇది వై.ఎస్ మార్కు రాజకీయం అని ఆయన అనుచరులు ప్రచారం చేయగా, ఆయనది రౌడీ రాజకీయమని ప్రతిపక్షం విమర్శించింది. అయితే..వై.ఎస్ ఫ్యామిలీ ఇటువంటివేవీ పట్టించుకోవు. వై.ఎస్.బాటలోనే ఆయన తనయుడు నడుస్తున్నారు. స్వంత బాబాయి హత్య కేసులో కడప ఎంపి అవినాష్‌రెడ్డి నిందితుడైనా..ఆయనను సీబీఐ అరెస్టుచేయకుండా జగన్ అప్పట్లో అడ్డుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా నలుగురు తెనాలి రౌడీల కూడా జగన్ వత్తాసు పలుకుతున్నారు. మొత్తం మీద..రౌడీలకు, హంతకులకు, రేపిస్టులకు, అవినీతిపరులకు వై.ఎస్ ఫ్యామిలీ మొదటి నుంచి మద్దతు ఇస్తూనే ఉంది. వారి కుటుంబానికి ఇదో అలవాటు..ఆ అలవాటును వారు ఎప్పుడూ మార్చుకోవాలనే ఆలోచన చేయరు. భవిష్యత్తులో చేస్తారనే నమ్మకమూ లేదు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జూన్ , 03:-**

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, రోగుల నుండి డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్యం అందించే పథకమని, రోగుల నుండి డబ్బు తీసుకోవడం సముచితం కాదని హితవు పలికారు. ఆసుపత్రి యాజమాన్యాలు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నట్లు ఐ వి ఆర్ ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణలో తేలిందన్నారు.. నగరంలోని సంజీవిని హాస్పిటల్, సుఖీభవ హాస్పిటల్, కర్నూలు హార్ట్ అండ్ బ్రెయిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుండి డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. ఈ హాస్పిటల్ లపై ఫిర్యాదులు నిజమా, కాదా అని ఎంక్వయిరీ చేయాలని, నిజమైతే వీటిని డీఎంపానెల్ మెంట్ చేయాలని కలెక్టర్ డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.. ఆయా ఆస్పత్రుల్లో రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారా అని రోగుల నుండి ఫీడ్బ్యాక్ తీసుకోవాలని కలెక్టర్ యాజమాన్యాలకు సూచించారు.. ఎన్టీఆర్ వైద్య సేవ కింద మందులను బయట తీసుకోవాలని రాయకూడదని, ఉచితంగా ఆస్పత్రులే ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులను ఫాలోఅప్ చేయాలని, అలాగే ఫాలో అప్ మెడిసిన్స్ కూడా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు..ఆసుపత్రులపై వస్తున్న ఫిర్యాదులకు సంబంధించి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ నెలలో ఒకసారి సమావేశం నిర్వహించుకొని ఫిర్యాదులపై వివరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా.ఎంవిఎన్ఎస్వి.భాస్కర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ఇన్చార్జి జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఇంఛార్జి డిసిహెచ్ఎస్ డా.రామకృష్ణ, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# జూన్‌లో పెనుసంచలనం..!?



ఆంధ్ర ప్రదేశ్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెలతో ఏడాది కావస్తోంది. కూటమి ఏడాది పాలన ఎలా ఉందనే దానిపై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. భారీ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి తన హామీలను నెరవేర్చుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యమైన హామీల్లో కొన్నిటిని ఇంకా నెరవేర్చలేదు. అయితే...గత జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి బయటపడి..ప్రగతితో దూసుకుపోవడం... అంత తేలికైన విషయమే కాదు. జగన్ చేసిన విధ్వంసం నుంచి కోలుకోవాలంటే కనీసం మరో పదేళ్లు పట్టేటట్లుంది. అక్కడ చూసినా..అవినీతి, విశృంఖలత్వం ...అరాచకంతో. .రాష్ట్రం కోలుకోలేని రీతిలో దెబ్బతింది. అయితే.. అనుభవజ్ఞుడైన చంద్రబాబు తనదైన రీతిలో రాష్ట్రాన్నిముందుకు తీసుకుపోవడానికి శ్రమిస్తున్నారు. ఆయన శ్రమకు ఇప్పుడిప్పుడే ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆగమైన రాజధాని మళ్లీ పట్టాలకెక్కింది. ఆగిపోయిన పోలవరం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రవేట్ పరంకాబోయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆగిపోయింది. వివిధ సంక్షేమపథకాలు అమలు అవుతున్నాయి. అయితే..కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడినా..అనుకున్నంత మైలేజ్ రాలేదన్నది నిజమే. దీంతో..ప్రతిపక్షస్థానానికి కూడా అర్హత సాధించలేని జగన్ మళ్లీ అధికారం తనదేనని రంకెలేస్తున్నారు. రేపటికి ఆయన ఘోరంగా ఓడి ఏడాది అవుతుంది. ఇంతలోనే..కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎక్కడ లేని అసంతృప్తి కనిపిస్తుందని, ఇంకేం ఉంది..తాను మళ్లీ అధికారంలోకి వచ్చేస్తున్నానని జగన్ ఒకటే కలలు కంటున్నారు. దీనికి కొంత మంది నిజమేనని సర్టిఫికేట్లు ఇస్తున్నారు. అయితే..వాస్తవంగా జగన్‌పై ప్రజలకు ఇంకా కోపం తగ్గలేదు. కొన్ని వర్గాల్లో అయితే..ఆయనపై జీవితాంతం కోపం, అసహ్యం తగ్గనే తగ్గదు. కూటమి ఎంత ఘోరంగా పాలన చేసినా...అసమర్థంగా, చేతగానితనంతో పాలన చేసినా..ఆయా వర్గాలు మాత్రం మళ్లీ జగన్ మోహం చూడడానికి కూడా ఇష్టపడడం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకోకుండా..కూటమిలోని కొందరు సందేహాస్పదులు మళ్లీ జగన్ వస్తాడేమోనన్న సందేహాలు వ్యక్తం చేస్తూ భయపడుతున్నారు. అయితే..జగన్ సంగతి తేల్చడానికి చంద్రబాబు తన వంతు ప్రయత్నాలు తాను చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ నెలలో అనూహ్యమైన సంఘటనలు జరుగుతాయనే భావన వ్యాప్తి చెందుతోంది. రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశం తరువాత పాలనలోనూ, రాజకీయంగా చంద్రబాబు పెనుమార్పులు తేవబోతున్నారు.

**కీలకమైన సంక్షేమపథకాలు అమలు**

ముందుగా ఈ నెలలోనే రెండు ప్రతిష్టాత్మకమైన సంక్షేమపథకాలను అమలు చేయబోతున్నారు. వాటిలో ముఖ్యమైనది తల్లికివందనం. ఒక కుటుంబంలో ఎంత మంది అర్హులు ఉంటే అంతమందికి తల్లికివందనం అందచేయబోతున్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన విద్యార్థులకు రూ.15000/- చొప్పున ఇవ్వబోతున్నారు. ఇప్పటి దాకా ఈ పథకాన్ని ఇవ్వలేదని జగన్ గ్యాంగ్ ఒకటే ప్రచారం చేస్తోంది. కాగా రైతుల కోసం అన్నదాతసుఖీభను అమలు చేయబోతున్నారు. అర్హులైన ప్రతి రైతులకు ఈ పథకం కింద రూ.20000/- ఇవ్వబోతున్నారు. ఈ పథకం కూడా ఈ జూన్‌లోనే అమలు చేయబోతున్నారు. కూటమి ఎన్నికల హామీ అయిన మెగా డిఎస్సీ పరీక్షలు కూడా ఈ మాసంలోనే అమలవుతోంది. సంక్షేమానికి సంబంధించి కీలకమైనవి ఇవి కాగా..రాజకీయంగా కూడా కొన్ని కీలకమైన నిర్ణయాలను చేయబోతున్నారు. వీటిలో మొదటిది పాలనా సంస్కరణలు. పాలనలో కీలకమైన ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను బదిలీ చేయబోతున్నారు. వైకాపా ముద్రపడిన అధికారులను పక్కకు పెడతారు. అదే సమయంలో సమర్థవంతంగా పనిచేసే అధికారులను పాలనలో కీలకం చేయనున్నారు. మరోవైపు మంత్రివర్గ విస్తరణ చేస్తారు. ఇప్పుడున్న మంత్రుల్లో కొందరిని తొలగించి..ఆస్థానాల్లో సీనియర్ ఎమ్మెల్యేలకు స్థానం కల్పిస్తారు. ఎమ్మెల్సీల నుంచి ఒకరిని కానీ..లేక ఇద్దరికి కానీ మంత్రివర్గంలో స్థానం ఇస్తారంటున్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలుచేయబోతున్నారు. ఇవన్నీ సంక్షేమానికి, పాలనకు సంబంధించిన అంశాలు కాగా..రాజకీయంగా కీలకమైన మరో నిర్ణయాన్ని కూడా ఈ నెలలోనే తీసుకోబోతున్నారంటున్నారు.

**జగన్ అరెస్టు...!**

ఇప్పటిదాకా కూటమి ప్రభుత్వం అంత్య ప్రధానంగా విచారణ చేయిస్తోన్న మద్యం కేసులో ఈ నెలలోనే కీలక పరిణామాలు జరిగే అవకాశం ఉంది. ఈ మద్యం కేసులో ఇప్పటిదాకా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులైన వారిని అరెస్టుచేశారు. అప్పటి సిఎంఓ కార్యదర్శితో పాటు, జగన్‌కు ఓఎస్టీడీ పనిచేసిన వ్యక్తిని, భారతీ సిమెంట్‌లో డైరెక్టర్‌గా ఉన్న వ్యక్తితో పాటు..మద్యం కేసులో కీలకమైన వ్యక్తిని సిఐడి అరెస్టుచేసింది. ఈ అరెస్టుల ద్వారా మద్యం ముడుపులు ఎవరికి చేరాయో..సిఐడి కనిపెట్టిందని, ఆ ముడుపులన్నీ జగన్‌కే చెందాయని తేలిందని, దీనితో ఆయన అరెస్టు తధ్యమనే భావన అన్ని వర్గాల్లో నెలకొంది. అయితే ఆయనను ఎప్పుడు అరెస్టు చేస్తారంటే..అదీ జూన్ నెలలోనే అని సమాధానం వస్తోంది.

మద్యం కేసుల్లో

జగన్‌ను అరెస్టు చేస్తే రాజకీయంగా అది పెనుసంచలనమే. వాస్తవానికి జగన్‌ను గత నెలలోనే అరెస్టు చేస్తారనే వార్తలు వచ్చాయి. ఆయన అరెస్టు కేంద్ర పెద్దలు అనుమతించారని, మద్యం కేసులో జగన్ పాత్రపై ఆధారాలు ఉంటే అరెస్టు చేసుకోమని వారి చెప్పారనే వార్తలు వచ్చాయి. అయితే..కట్టుదిట్టమైన ఆధారాలు లభించాకే ఆయనను అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని, ఈ నెలలోనే మద్యం కుంభకోణ అంతిమ లబ్దిదారుని తేలుస్తారని, దీంతో జగన్‌ను అరెస్టు చేస్తారంటున్నారు. మొత్తం మీద..ఏడాది క్రితం బ్రహ్మాండమైన మెజార్టీతో కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారాన్ని చెపట్టింది. ఇప్పుడు ఏడాది తరువాత ఇదే జూన్‌లో సంచలనాలతో పాలనను,రాజకీయాన్ని రక్తి కట్టించబోతోంది. చూద్దాం..జూన్ నెలలో ఎటువంటి సంచలనాలు జరుగుతాయో...?

# డిఫాల్ట్ ఉన్న రైస్ మిల్లర్లు సీ.ఎం.ఆర్ క్లియర్ చేసి మిల్లింగ్ కొనసాగించాలి...

**ఉదయం న్యూస్ వనపర్తి.**





రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మిల్లులకు అప్పగిస్తే పద్ధతి ప్రకారం నిలువ చేయకుండా బయట గుట్టలుగా పడేసి తడసిపోయింది. సీ.ఎం.ఆర్ ఇవ్వలేము అనడం సమాహం కాదు. ప్రభుత్వం ఇచ్చిన వడ్లు తీసుకోకుండా ప్రైవేటుగా వడ్లు తీసుకొని మీల్లింగ్ చేసే మిల్లులపై చర్యలు కఠినంగా ఉంటాయి. డిఫాల్ట్ మిల్లర్లు క్లియర్ చేసి నిజాయితీగా ముందుకు వస్తే సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాము-తెలంగాణ రాష్ట్రం పౌరసరపరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహాన్. వనపర్తి జిల్లా. నాగర్ కర్నూల్ జిల్లా ఉన్న రైస్ మిల్లులు సగనికి ఫైల్ డిఫాల్ట్ పై ఉండటం ధాన్యం సేకరణకు ప్రధాన సమస్య మారిందని తెలంగాణ రాష్ట్ర పౌరసరపరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్ అన్నరు.( నేడే మంగళవారం) వనపర్తి జిల్లా ఐ సి డి ఓ సి సమావేశ మందిరంలో వరి కొనుగోలు పై వనపర్తి. నాగర్ కర్నూల్ జిల్లాల అధికారులు ఐ కే పి. పి ఎస్ సి ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వహణతో ఏర్పాటు చేసిన బేటీలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉన్నరు.

# పుష్పగిరిలో పురాతన శ్రీ మృత్యుంజయ స్వామి విగ్రహం గుర్తింపు

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




కడప జిల్లా వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ అయిన పంచమనది పుణ్యక్షేత్రం పుష్పగిరి లో శ్రీ వైద్యనాథ స్వామి దేవాలయం కు అతి సమీపంలోని పురాతనమైన శ్రీ మృత్యుంజయ స్వామి విగ్రహం ఉండటాన్ని గుర్తించినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం మీడియాకు తెలిపారు..ఈ సందర్భంగా ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ%శీ% కొండ నుంచి ఖాజీపేటకు వెళ్లే రహదారిలో చింతలపత్తూరుకు అతి సమీపంలో ఓ దుర్గ గుడి ఉండేదన్నారు .ఆ గుడి ప్రాంగణంలో బహిర్గతంగా సుమారు 15 సంవత్సరాల క్రితం ఒక శివుని విగ్రహ%శీ%,, పానమట్టం ఉండేవని తెలిపారు.వాటిని పుష్పగిరి ప్రాంతానికి చెందిన కురుమద్ది రమణమూర్తి, గ్రామస్తులు కట్టెపుల్లలు తెచ్చుకోవడానికి వెళ్లిన సమయంలో రమణమూర్తి ఆ విగ్రహాన్ని, పానమట్టం కనుగొని అక్కడి నుంచి శ్రీ వైద్య నాదస్వామీ ఆలయం కు సమీపంలో ఉండే పాతాళ గణపతి ఆలయ ప్రాంగణంలోకి చేర్చి ఆ విగ్రహానికి రమణమూర్తి మృత్యుంజయ స్వామి అని పేరు పెట్టినట్లు రచయిత వివరించారు. విగ్రహం విషయాల గురించి రమణమూర్తి బంధువు రాజేష్ తనకు చెప్పారని రచయిత వెల్లడించారు.దీనిపై మరింత పరిశోధన చేయనున్నట్లు రచయిత తెలిపారు...

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది జిల్లా ఎస్పీ

**ఉదయం న్యూస్ వనపర్తి**



జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కరాటే విద్యార్థులకు ఉచిత శిక్షణ నిర్వహిణ ఎస్పీ.కరాటే విద్యార్థుల్లో,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్., అన్నార శ్రీరంగాపురం పోలీస్టేషన్లో హెూంగార్డ్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కరాటే విద్యార్థులకు బెల్టుల, సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్భంగాఎస్పీ గారు మాట్లాడుతూ... కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి యొక్క నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం మరియు నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచగలవని తెలియజేసారు. కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. భయాన్ని నిరాశను తగ్గిస్తుందని సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యాన్ని కరాటే పెంచుతుందని వారు తెలియజేశారు. మానసిక దృఢత్వం పొందవచ్చు శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుం దని వారు ఈ సమావేశంలో పేర్కొ న్నారు. ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమం మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండు జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హెూంగార్డ్ శ్రీనివాసులును ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ విధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కరాటే ఉచితశిక్షణ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, క్లూస్ టీం ఎస్సై, రవి సాగర్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, దివ్యా, హెూంగార్డ్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఫస్ట్ లాంగ్వేజ్ సెకండ్ లాంగ్వేజ్ అభ్యర్థులను పరిగణలోనికి తీసుకోవాలంటూ....




సీబీఎస్ఈ సిలబస్ ప్రకారం టెన్త్లో ఫస్ట్ లాంగ్వేజ్ ఇంగ్లిష్, సెకండ్ లాంగ్వేజ్ తెలుగు చదివిన వారికి డీఎస్సీ 2025లో అవకాశం ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ ఎమ్మిగనూరుకు చెందిన వెలికంటి సాంబశివ మరో వ్యాజ్యం వేశారు. అలాగే బీఈడీ చివరి సంవత్సరం చదువుతున్న వారిని డీఎస్సీ నుంచి మినహాయించడంపై, మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణకు 90 రోజుల గడువు ఇవ్వకపోవడం వంటి అంశాలపై పిటిషన్లు దాఖలైనాయి. వీటికి పాఠశాల విద్యాశాఖ తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.ప్రణతి వాదనలు వినిస్తూ.. వయో పరిమితిని పెంచాలని కోరుతున్న వారికి 2024 డీఎస్సీ నాటికే అర్హత లేదన్నారు. నిర్దిష్ట పోస్టులకు తప్ప.. మిగిలిన పోస్టులకు సీబీఎస్ఈలో ఫస్ట్ లాంగ్వేజ్గా ఇంగ్లిష్ చదివినవారు అర్హులేనన్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు జారీ చేశామని, పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని.. ఈ దశలో పరీక్షలను వాయిదా వేయడం సరికాదని, ఆ పిటిషన్లను కొట్టేయాలని కోర్టును కోరారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి అనుబంధ పిటిషన్లను కొట్టేశారు.

# ఈరోజు వనపర్తి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు డాక్టర్ బచ్చు రామును ఘనంగా సన్మానించడం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వర టెంపుల్ ఫౌండర్ ఇట్యూరు వీరయ్య ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్యవైశ్యులు అంటే ఒక ధర్మానికి ఒక కులానికి ఒక సంఘానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చేవాడే ఆర్యవైశ్యుడు ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ పోయి మన యొక్క సమస్యలను సాల్వ్ చేసుకుంటా కోరడం జరిగింది. అదేవిధంగా వనపర్తి ఆర్యవైశ్య ముద్దుబిడ్డ నాగబంది యాదగిరి డాక్టర్ పోచ రవీందర్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. అంచల్ అంచలగా ఎదుగుతున్న వనపర్తి పట్టణ మాజీ బిజెపి అధ్యక్షుడు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన బచ్చు రామును ఇంకా ఎన్నో బాధ్యతలు స్వీకరించి వనపర్తికి ఎమ్మెల్యే దిశగా ప్రయాణించాలని ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలకు సమస్యలు తీర్చాలని పట్టణ సమస్యలు తీర్చాలని వారు ఆశ్రయించడం జరిగింది. వనపర్తి గంజి గణేష్ టెంపుల్ అధ్యక్షులు భారం బాలకృష్ణ ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా ఆర్యవైశ్య గణేష్ వాకింగ్ గ్రూప్ అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు వారి మిత్రబృందం ఘనంగా సన్మానించడం జరిగింది వనపర్తి పట్టణ ఆర్యవైశ్య అంటేనే ఒక అభిమానం బచ్చురామ్ మీద వనపర్తి పట్టణ ప్రజలు మరియు ఆర్యవైశ్యులు అని తెలపడం జరిగింది. ఈరోజు ఢిల్లీలో కూడా రేఖ గుప్తా ఆర్యవైశ్య సీఎంగా ఉన్నారు ఆంధ్రప్రదేశ్లో మన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ టీజీ వెంకటేష్ ప్రజలకు ఎన్నో రకాలుగా సేవ చేయడం జరిగింది. ఆ విధంగా ముందుకు వెళ్లాలని వారి ఆశయాలను తీసుకోవాలని పొట్టి శ్రీరాములు ఆశయాలను తీసుకోవాలని మరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కొణిజేటి రోశయ్య ఆంధ్రప్రదేశ్కు సీఎంగా చేయడం జరిగింది మరి ఆర్యవైశ్యులు అంటే దేశానికి ముద్దుబిడ్డలుగా ఉన్నారు కాబట్టి వనపర్తి పట్టణం నుండి వనపర్తి ముద్దుబిడ్డెనా ఆర్యవైశ్యుడు బచ్చు రాము ముందుకు వెళ్లాలని ఆశీర్వదించడం వారి యొక్క మిత్రబృందం తెలపడం జరిగింది వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంగంఅధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తి పట్టణ పుర ప్రముఖులు మీరు ఆశీర్వదించడం సంతోషంగా ఉంది కాబట్టి మీ యొక్క ఆశయాలను ప్రజలను కలుపుకుంటూ పోయి వారికి నా శాశక్తుల సహకరిస్తానని చెప్పి చేయడం జరిగింది.

# చనిపోయిన దిక్షిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రూపాయలు చెక్కును అందజేసిన ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యులు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




చాగలమర్రి మండలం, తోడెండ్లపల్లె గ్రామానికి చెందిన దీక్షిత అనే 4 సంవత్సరాల వయసు గల పాపను, మైలవరం మండలం మొరగుడి గ్రామానికి చెందిన రహమతుల్లా అనే కిరాతకుడు మానసికంగా, లైంగికంగా చిత్రహింసలు పెట్టి చంపేసి ముళ్ళపొదల్లో పడి వేయడం చాలా బాధాకరం. చనిపోయిన దిక్షిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు శ్రీమతి కల్పలత రెడ్డి గారి సమక్షంలో 2 లక్షల రూపాయలు చెక్కును అందజేసిన ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రారెడ్డి గారు..... ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాష గారు, నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి గారు, శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి గారు, వైఎస్ఆర్సీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి గారు, చాగలమర్రి ఎంపిపి వీరభద్రుడు, షేక్ బాబూలాల్ గారు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ

# ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేయండి

## ఋణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, జూన్, 03 :-**

జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి

రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల ద్వారా అందజేసే రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద తీసుకొని రావాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు సుధాకర్ పాల్గొన్నారు.డిపిఆర్ఓ నంద్యాల వారి ద్వారా జారీ

# ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కమాన్ చౌరస్తాలో మున్సిపల్ కాలువలపై అక్రమ నిర్మాణాలు తొలగించాలిలి .... %దీజఖీ% రాష్ట్ర అధ్యక్షులు చెన్నరాములు ముదిరాజ్ :తేదీ : 03 - 6 - 2025 మంగళవారం రోజు వనపర్తి పట్టణంలోని కమాన్ చౌరస్తాలో మున్సిపాలిటీ కాలువలపై అక్రమంగా దుకాణముల షెటర్లు నిర్మించడం వల్ల కాలువలో పేరుకుపోయిన కుళ్ళు , బురద పేరుకుపోయి నీరు నిలువగా ఉండటం వల్ల మురుగు వాసనతో ఆ ప్రాంతమంతా కూరగాయల కోసము కిరాణం కోసం వచ్చిన ప్రజలు దుర్గంధంతో భరించలేకపోతున్నారు . అక్రమంగా ముందుకు జరిగి కాలువలపై నిర్మాణం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి కాలువల పైన ఫుట్ పాత్ ఏర్పాటు చేస్తే కాలినడకన పోయే వాళ్లకు ట్రాఫిక్ సమస్య ఉండదు. కాబట్టి వెంటనే అక్రమంగా ముందుకు జరిగి నిర్మించిన షాపులను కూల్చివేసి ట్రాఫిక్ సమస్యను , యాక్సిడెంట్లను తగ్గించాలని, మున్సిపల్ కమిషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్ గార్లు తక్షణమే పరిష్కారం చేయాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ హెచ్చరించారు . అక్రమంగా లంచాలు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం సభకు కాదని , ఈ విధంగా ముందుకు జరిగి అక్రమ నిర్మాణాలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆయన అధికారులను నిలదీశారు. యజమానులు ఇప్పటికైనా వెనక్కి జరిగి తమ నిర్మాణాలు చేసుకొని ట్రాఫిక్ సమస్యలకు అంతరాయం కలిగించకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ప్రయత్నిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు , అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, ఏర్పుల తిరుపతి , పుట్టపాకుల బాలు తదితరులు పాల్గొన్నారు .

# అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి:

**- ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.**



**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతి నిధి**

జూన్ 28 న కడప నగరంలో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఐటిఐ కళాశాలలో మహాసభ కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు బకాయలు చెల్లించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. విద్యార్థులకు సంవత్సరం పూర్తి అయినప్పటికీ తల్లికి వందనం ఇప్పటికీ విడుదల చేయలేదని వారు అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ బిల్లులు సకాలంలో విడుదల చేయకుండా, హాస్టల్ కు రెగ్యులర్ వార్డెన్ లను నియమించకుండా ఇంచార్జ్ లతో కాలం గడుపుతుందని వారు తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు వేల రూపాయలు వసూలు చేస్తూ అడ్మిషన్ ఫీజు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ వంటి పేర్లతో రక రకాలుగా ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు.





# పేద మధ్యతరగతి విద్యార్థులకు అందని ప్రైవేట్ విద్య అందేనా? ఏఐఎస్ఎఫ్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

బేతంచర్ల లో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా మేము నిర్ణయించిందే ఫీజు అని లక్షల రూపాయలను తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి వ్యాపారం నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే ఎన్నికల ప్రచారం తలపించే విధంగా రంగురంగుల కరపత్రలతో అసత్య ప్రచారాలు నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు లను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రజలు త్వరితగతిన ఈ-కేవైసీను పూర్తి చేసుకోవాలి... ఎంపీడీవో విశ్వ మోహన్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ప్రజలందరూ త్వరితగతిన ఈ- కేవైసీను పూర్తి చేసుకోవాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని గల సచివాలయాల యందు ఈ కేవైసీను పూర్తి చేసుకోవాలని ఆయన తెలియజేశారు.మండల వ్యాప్తంగా రేషన్ కార్డులకు సంబంధించి ఈ- కేవైసీలు,హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లు చాలా పెండింగ్ ఉన్నాయని ఆయన తెలియజేశారు.ఈ-కేవైసీ మరియు హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం అందజేసే పథకాలు వర్తిస్తాయని, లేనియెడల ప్రభుత్వ పథకాలు ఏవి మంజూరు కావని ఆయన తెలియజేశారు.రేషన్ కార్డు నందు ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలందరూ బయోమెట్రిక్ ను అప్డేట్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కేవైసీ కు మరియు హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ పరిధిలోని గల సచివాలయ సిబ్బందిని సంప్రదించి వారి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

# ఆంధ్ర సారస్వత పరిషత్తుకు కొంకుల రాంబాబుకు ఆహ్వానం.

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం శ్రీ అచలానంద స్వామి ఆశ్రమంలో జూన్ 8వ తేదీ ప్రతిష్టాత్మకంగా జరపతలపెట్టిన కవి సమ్మేళనానికి బద్వేల్ కు చెందిన , తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొంకుల రాంబాబుకు ఆంధ్ర సారస్వత పరిషత్ సంచాలకులు బొల్లు రామ్మోహన్ ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొని కవి సమ్మేళన దిగ్విజయం చేయవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొంకుల రాంబాబు మాట్లాడుతూ ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం తోటపల్లి దగ్గర్లోని శ్రీ అచలానంద ఆశ్రమంలో కవి సమ్మేళనం నిర్వహించడం ముదావహం అన్నారు . ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశేషంగా కవులు పాల్గొని జిల్లా ఖ్యాతిని, రాయలసీమ కీర్తిని దశ దిశలా వ్యాపింపచేయాలని ఈ సందర్భంగా కొంకుల రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఆహ్వానం అందించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



పలుగురాళ్లపల్లెలో వేలంగిని మాత ఉత్సవాలలో భాగంగా వృషభ బండలాగుడు పోటీలను ముఖ్య అతిథులుగా హాజరైన పబ్రహ్మంగారిమఠం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మంగళవారం బండలాగుడు ఎద్దుల పోటీలను ప్రారంభించడం జరిగింది. అంతకుముందు తెలుగుదేశం పార్టీ నాయకులను ఇతర పెద్దలను పూలమాలలతో,శాలవాలతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లగసాని వీరయ్య,పూజా శివయ్య యాదవ్,రిటైర్డ్ వార్డెన్ ప్రభాకర్,మేకల సుధాకర్ యాదవ్,పలుగురాళ్లపల్లె సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్తుకు కొంకుల రాంబాబు కు ఆహ్వానం.

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం శ్రీ అచలానంద స్వామి ఆశ్రమంలో జూన్ 8వ తేదీ ప్రతిష్టాత్మకంగా జరపతలపెట్టిన కవి సమ్మేళనానికి బద్వేల్ కు చెందిన , తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కొంకుల రాంబాబుకు ఆంధ్ర సారస్వత పరిషత్ సంచాలకులు బొల్లు రామ్మోహన్ ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొని కవి సమ్మేళన దిగ్విజయం చేయవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొంకుల రాంబాబు మాట్లాడుతూ ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం తోటపల్లి దగ్గర్లోని శ్రీ అచలానంద ఆశ్రమంలో కవి సమ్మేళనం నిర్వహించడం ముదావహం అన్నారు . ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశేషంగా కవులు పాల్గొని జిల్లా ఖ్యాతిని, రాయలసీమ కీర్తిని దశ దిశలావ్యాపింపచేయాలని ఈ సందర్భంగా కొంకుల రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఆహ్వానం అందించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య పాల్గొన్నారు.

## ఈనెల 7 తేది ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఈనెల ఏడో తేదీ కడపలో ప్రమాణ స్వీకారం చేస్తున్నారు ఇందుకు తగిన ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు బద్వేలు వాసి అయినా సూర్యనారాయణ రెడ్డి గత 33 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తున్నారు ఆయన సేవలు గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు వారాల క్రితం డిసిసిబి చైర్మన్గా నియమించారు ఇప్పుడు ఆయన కడపలో అతిరథుల మధ్య 7వ తేదీ ప్రమాణ స్వీకారంచేస్తున్నారు.

## బద్వేలు శివాలయం భూముల కబ్జాను అడ్డుకున్న ఆలయ ఈవో చైర్మన్



బద్వేలు ఉదయం ప్రతినిధి

శివాలయం భూమి కబ్జా చేసే ప్రయత్నం అడ్డుకున్న ఆలయ ఈవో చైర్మన్ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం కు గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ విలేజ్ లో సర్వే నెంబర్లు 981/1. 981/2 లలో 9ఎకరాల 72 సెంట్లు భూమి కలదు ఆ భూమి కి శివాలయం చైర్మన్ పాటూరు శివ శంకర్ రెడ్డి ఆలయ ఈవో రామలింగారెడ్డి కొండ్రెడ్డి గంగిరెడ్డిలు సర్వే చేయించి శివాలయం భూమికి సంబంధించిన హద్దులు ఏర్పాటు చేసుకున్నారు ఆ భూమి మున్సిపాలిటీ పరిధిలో ఉండడం ఆ భూమి విలువ కోట్లల్లో ఉండటంతో కబ్జాదారుల కన్ను పడింది సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు శివాలయం సంబంధించిన భూమి సుమారు 15 సెంట్లు ఆక్రమించేందుకు పునాదులు తీసి ఉంచారు విషయం తెలుసుకున్న శివాలయం చైర్మన్ శివ శంకర్ రెడ్డి ఆలయ ఈఓ కలిసి సదరు స్థలాన్ని పరిశీలించి అది శివాలయం చెందిన భూమిగా నిర్ధారించి పునాదులు పై మట్టి వేయించి యధా ప్రకారం చేశారు ఈ సందర్భంగా ఆలయ ఈవో రామలింగారెడ్డి చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ శివాలయం సంబంధించిన భూమిలో ఎటువంటి ఆక్రమణలు చేయాలని చూసినా కట్టడాలు నిర్మించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే కేసులు నమోదు చేస్తామని తెలిపారు

# వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో మార్నింగ్ వాక్.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి పానగల్ రోడ్డు గల రోడ్డు విస్తరణ బాధితులను వనపర్తి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ కోసం సహకరించాలని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .గతంలో రోడ్డు విస్తరణ బాధితుల సమస్యలను పట్టించుకోకుండా నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేశారు గత పాలకులు మాట ఇచ్చి మాట తప్పారని అని బాధితులు వాపోయారు.రోడ్డు విస్తరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మాట ఇచ్చి మోసం చేశారని బాధితులు పేర్కొన్నారు.రోడ్డు విస్తరణ బాధితులు కు గత పాలకులు ఒక్క ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు కుమారులు ఉంటే ఒకరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి మిగతా ఇద్దరికీ ఇవ్వలేదన్నారు అలాంటి వారు మా దృష్టికి తీసుకు వచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చినవారికి మూడో ఫ్లోర్లో ఇచ్చి ఇచ్చినందుకు బాధితుల తల్లిదండ్రులుకు మూడో ఫ్లోర్ కు ఎక్కడానికి ఇబ్బందిగా ఉందా అని రోడ్డు విస్తరణ బాధితులు పేర్కొన్నారు కొంతమంది బాధితులు మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్దు మాకు ప్లాట్ ఇప్పించండి మేము ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటామని ఎమ్మెల్యే కి తెలియజేశారు.రోడ్డు విస్తరణ బాధితుల కోరిక మేరకే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నా

## గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతికు ఘన సన్మానం

తుగ్గలి: ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని కొత్తపల్లి గుడిసెలకు చెందిన టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటపతి ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా నియమించడంతో మంగళవారం విజయవాడ నగరంలో జరిగిన తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సులో పి.వెంకటపతి ను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ శ్రీ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గిరిజన ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర గిరిజన సలహామండలి సభ్యులు పి.వెంకటపతి మాట్లాడుతూ రాష్ట్రంలోనే గిరిజనల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు.గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నుండి గిరిజనులకు అందుతున్న సంక్షేమ పథకాలు అన్నిటిని రద్దుచేసి గిరిజనులకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. అయితే వెన్నుపోటు పొడిచే అలవాటు ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వెన్నుపోటు అంటూ ఆందోళన కార్యక్రమాలకి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాక రాష్ట్రంలో రెండవ గిరిజన మండలంగా ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన తుగ్గలి మండలంలోని అన్ని గిరిజన గ్రామాలకు తారు రోడ్లు వేయించిన ఘనత కేఈ కుటుంబానికి దక్కిందన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తూ,ఆ ప్రాంత ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజల నుండి మన్నలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం - 300 మందికి కంటి పరీక్షలు

ఉదయం న్యూస్ వనపర్తి.



బి.ఆర్.ఎస్ సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలువనపర్తి జిల్లా కేంద్రం లో 20 వ వార్డు గాంధీనగర్ లో జూన్ 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా..వనపర్తి BRS సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి.BRS సోషల్ మీడియా ఆధ్వర్యంలో... ఏర్పటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం.20వార్డ్ అభయ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలు, వృద్ధులు పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా %BRS% పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం స్ఫూర్తిగా కంటి వైద్య శిబిరం వినియోగించుకున్న ప్రజలకు అభినందనలు తెలిపారు, పేద ప్రజలను దృష్టి లో పెట్టుకొని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో BRSపట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, తాజా మాజి కౌన్సిలర్స్,ఉంగుళం తిరుమల్, కంచ రవి, వసంత, రహీం, గులాం ఖాదర్, ఎర్రశ్రీను, ఇమ్రాన్ బిన్ అలీ, వార్డు అధ్యక్షులు కాలూరి రవి,యూత్ అధ్యక్షులు సూర్యావంశం గిరి, %BRSV% జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, దేగ మహేశ్వర్ రెడ్డి.వెంకటేష్, అలీం, సయ్యద్ జావీద్, అఫ్రోజ్, నల్లబోతుల నరసింహ, క్రాంతికుమార్, నంస శంకర్ బుచ్చి బాబు, అరుణ్ వాల్మీకి, ప్రణీత్ వాల్మీకి, జాషువా, భాను యాదవ్, శ్రవణ్ కుమార్, ఉదయ్, కురుమూర్తి.

## ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌పై హైకోర్టులో దాఖలైన పిటిషన్‌లను కొట్టేసిన ధర్మాసనం

కడప (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి

జూన్ 6వ తేదీ నుంచి ప్రారంభంకానున్న డీఎస్సీ రాత పరీక్షలను నిలిపి వేయాలని స్టే కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. డీఎస్సీ పరీక్ష నిలిపివేతకు సహేతుకమైన కారణాలు సమర్పించనందున స్టే విధించలేమని కోర్టు తేల్చి చెప్పింది. పైగా డీఎస్సీ పరీక్షలను నిర్వహించే ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ నేపథ్యంలో స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఇప్పటికే హాల్ టికెట్లు కూడా జారీ చేయడం జరిగిందని, పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పడంతో.. ఈ దశలో విస్తృత ప్రయోజనాల దృష్ట్యా పరీక్షలను నిలిపివేయడం సరికాదని చెప్పింది. ఉద్యోగాల భర్తీ విషయంలో విధానపరమైన నిర్ణయం తీసుకునే హక్కు పూర్తిగా ప్రభుత్వానికే ఉంటుందని స్పష్టం చేసింది. హౌజ్‌మోషన్లో దాఖలైన వ్యాజ్యాలపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

## 2024 డీఎస్సీకి అర్హత ఉన్న వారిని ప్రస్తుత డీఎస్సీలో అర్హులుగా ప్రకటించాలంటూ.. పిటీషనర్లు

2011లో ప్రభుత్వం జారీచేసిన జీవో 51 ప్రకారం ఏడాదికి రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే నిబంధనలకు భిన్నంగా ఒక్కసారి మాత్రమే టెట్ పరీక్ష నిర్వహించినట్లు పిటిషనర్లు పేర్కొన్నారు. రెండోసారి టెట్ పరీక్ష నిర్వహించకుండానే డీఎస్సీ 2025 నోటిఫికేషన్ జారీచేయడం చట్ట విరుద్ధమంటూ చిత్తూరు జిల్లాకు చెందిన పిప్రభాకర్‌తోపాటు మరికొందరు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. అలాగూ 2024 ఫిబ్రవరి 12న జారీచేసిన ఏపీ డీఎస్సీ 2024కి తాము వయసు పరంగా అర్హత సాధించామని, కూటమి సర్కార్ దానిని రద్దు చేయడంతో అధిక వయసు కారణంగా ఈ ఏడాది ఏప్రిల్ 20న జారీచేసిన నోటిఫికేషన్‌కు అనర్హులమైనట్లు మరికొందరు పిటిషన్లు దాఖలు చేశారు. డీఎస్సీ 2024కు అర్హులైన వారంతా ప్రస్తుత డీఎస్సీకి అర్హులుగా ప్రకటించాలని వారు కోరారు.

## నాడు పీసీసీ అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి సిఎల్పీ నేతగా నేను ఎన్నికలకు ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేసాం :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

ఉదయం న్యూస్ వనపర్తి



మూలుగుమాడు భూభారతీ సర్వే పైలెట్ ప్రాజెక్టు సందర్భంగా స్పీచ్ పాయింట్స్‌దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి.. రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యం టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసింది. అసలు రైతును ఆగం చేసింది. టిఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టి తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు.. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారు ఎన్నికల ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేసాం. భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది.. ఎటువంటి విచారణ చేయలేదు. తిరిగి ఆ అసైన్డ్ భూములన్నిటిని విచారించి అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతాం భూమిలేని పేదలకు సాగుభూమి, ఇళ్ల స్థలాలు ఇచ్చే ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నాం. ఆబాది భూమిని సర్వే చేసే అవకాశం కొత్త చట్టం కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించి. గ్రామసభలో ఎవరు భూములు అమ్మారు.. భూ రికార్డుల్లో జరిగిన మార్పులను గ్రామ సభ ద్వారా వివరించే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పిస్తుంది. భూభారతి చట్టం ప్రజలు సాధించిన విజయం, రైతులు భూమికి ఉన్న న్యాయబద్ధమైన హక్కులను కొలిచి అప్పగిస్తాం. పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేపడుతున్నాము అంటే ములుగుమాడు ఊరంతా కదిలి వచ్చింది. దీనిని బట్టి అర్థమవుతుంది ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప కీర్తి రాబోతుందని భూభారతి చట్టం మన అందరిదీ అవగాహన చేసుకోవాలి పది మందికి వివరించాలి....



# సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



# విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.



ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజే చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.

# భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం. అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.



# ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు



మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.

ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.

# భారత సంతతి రేడియో జాకీపై హత్యాయత్నం..

ముగ్గురు ఖలిస్థానీలను దోషులుగా తేల్చిన కోర్టు దాదాపు మూడేళ్ల కిందట న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో భారత సంతతికి చెందిన రేడియ జాకీపై ఖలిస్థానీ వేర్పాటువాదులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. తమ భావజాలాన్ని వ్యతిరేకిస్తున్నాడనే అక్కసుతో ఆయనను టార్గెట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయన రెండు నెలల పాటు ఆస్పత్రులో చికిత్స అనంతరం కోలుకున్నారు. ఏకంగా 350 కుట్లు పడ్డాయంటే ఎంతలా ఒంటికి గాయాలయ్యాయో అర్థం చేసుకోవచ్చు. తాజాగా, ఈ కేసులో న్యూజిలాండ్ కోర్టు ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించింది.

భారత సంతతికి చెందిన రేడియో జాకీపై హత్యయత్నం కేసులో ముగ్గురు ఖలిస్థానీ తీవ్రవాదులను న్యూజిలాండ్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఖలిస్థానీ భావజాలానికి వ్యతిరేకంగా గళం విప్పిన ఆక్లాండ్ రేడియో హోస్ట్ హర్నెక్ సింగ్‌పై హత్యకు ఈ ముగ్గురూ కుట్రలు చేసినట్టు పేర్కొంది. 27 ఏళ్ల సర్వజీత్ సిద్ధూ, 44 ఏళ్ల సుఖ్‌ప్రీత్ సింగ్, ఆక్లాండ్‌కు మరో వ్యక్తి.. హర్నెక్‌పై దాడికి పాల్పడ్డారు. వేర్పాటువాద ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని తట్టుకోలేకపోయిన ఖలిస్థానీలు.. అతడ్ని హత్య చేయడానికి పూనుకున్నారు. దీంతో 2020 డిసెంబరు 23న ఇంటి వద్దే అతడిపై కత్తులతో దాడిచేశారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి మార్క్ వూల్‌ఫోర్డ్.. సమాజ రక్షణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా



బలమైన నిరోధం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇంటి బయటే హర్నెక్ సింగ్‌పై మెరుపుదాడి చేసిన తీవ్రవాదుల బృందం.. 40 కంటే ఎక్కువ కత్తిపోట్లు పొడించింది. దాదాపు మృత్యు ముఖంలోకి వెళ్లిన అతడు కోలుకోవడానికి 350 కంటే ఎక్కువ కుట్లు, అనేక శస్త్రచికిత్సలు చేశారు.

'ఈ దాడి వెనుక మతోన్మాదం ఉంది. ... ఈ సందర్భంలో శిక్షకు భిన్నమైన విధానం అవసరం. మరింత హింస నుంచి సమాజాన్ని రక్షించడంపై దృష్టి పెట్టాలి ఇతరులను నిరోధించే బలమైన సందేశాన్ని పంపడం చాలా అవసరం' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

మూడు కార్లతో వెంబడించిన దుండగులు.. ఇంటి దగ్గర కారు దిగుతుండగా ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తీవ్ర గాయాలైన అతడు వారి నుంచి తప్పించుకుని కారులోకి వెళ్లి లాక్ చేసి, హారన్ మోగించాడు. ఆ శబ్దానికి ఇరుగుపొరుగు వారు బయటకు రావడంతో నిందితులు అక్కడ నుంచి పరారయ్యారు.

అంతకు ముందు అవతార్ సింగ్ అనే మాజీ బాడీ బిల్డర్ కోర్టులో మాట్లాడుతూ.. ఆక్లాండ్‌కు చెందిన నిందితుడితో తనకు స్నేహం ఏర్పడిందని, అయితే, అతడికి మాఫియాతో సంబంధాలున్నట్టు తెలిసి 2018 నుంచి దూరం పెట్టినట్టు తెలిపాడు. హర్నెక్‌ను చంపాలని తనను అడిగితే తిరస్కరించానని అవతార్ ఫ్రెండ్ బల్జిందర్ కూడా కోర్టులో వెల్లడించాడు. డిసెంబరు 23న జస్పాల్ సింగ్ తనకు ఫోన్ చేసి.. పని పూర్తయిందని, ఇకపై రేడియోలో అతడి గొంతు వినబడదని చెప్పాడని వివరించాడు.


సిక్కు మతానికి సంబంధించిన తన అభిప్రాయాలు ఉదారవాదంతో కూడుకుని ఉంటాయని, అయితే తనపై హత్యాయత్నం చేసివారు సంప్రదాయవాద వైపు ఉన్నారని హర్నెక్ పేర్కొన్నారు. హత్యాయత్నం నేరానికి సంబంధించి సాక్ష్యాలు, ఆధారాలు బలంగా ఉండటంతో ముగ్గుర్నీ న్యాయమూర్తి దోషులుగా నిర్ధారించారు. వీరికి వచ్చే ఏడాది శిక్షలను ఖరారుచేయనున్నారు.

# తుపాకీ గురిపెట్టి తాళి కట్టించారు!

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడు.. టీచర్ కొలువులో చేరాడు. దీంతో అతడ్ని తన అల్లుడిగా చేసుకోవాలని భావించిన ఓ వ్యక్తి.. తన కుమార్తెను పెళ్లి చేసుకోవాలని కోరాడు. కానీ, అందుకు ఆ యువకుడు నిరాకరించాడు. దీంతో ఎలాగైనా తన కూతుర్నే అతడు పెళ్లి చేసుకోవాలని, మరొకరితో అతడికి పెళ్లి జరగకూడదని భావించాడు. కొందర్ని అతడు విధులు నిర్వహిస్తోన్న స్కూల్‌కు పంపి.. ఎత్తుకొచ్చి బలవంతంగా పెళ్లి చేయించిన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడ్ని కిడ్నాప్ చేసి.. అతడికి తుపాకి గురిపెట్టి ఓ యువతి మెడలో బలవంతంగా తాళి కట్టించారు. విస్తుగొలిపే ఈ ఘటన బిహార్‌లోని వైశాలి జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వైశాలి జిల్లా మహేయ మల్పూర్ గ్రామానికి చెందిన యువకుడు గౌతమ్ కుమార్.. ఇటీవలే బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో అర్హత సాధించాడు. అతడికి రేపురాలోని ఉత్క్రామిట్ మధ్య విద్యాలయ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం లభించింది. ఇటీవలే అతడు విధుల్లో చేరాడు. అయితే, బుధవారం మధ్యాహ్నం కారులో వచ్చిన కొందరు వ్యక్తులు.. స్కూల్ నుంచి గౌతమ్‌ను బలవంతంగా తీసుకెళ్లిపోయారు. ఈ విషయం గౌతమ్ కుటుంబసభ్యులకు తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు తొలుత పట్టించుకోకపోవడంతో అతడి కుటుంబసభ్యులు అదే రోజు రాత్రి రోడ్డుపై నిరసనకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై.. గౌతమ్ ఆచూకీ కోసం గాలించారు. గురువారం ఉదయం అతడు ఎక్కడున్నదీ గుర్తించారు. గౌతమ్‌ను రాజేశ్ రాయ్ అనే వ్యక్తి అపహరించి.. తన కుమార్తెతో బలవంతంగా పెళ్లిచేసినట్టు తేలింది. గతంలో తన కుమార్తె చాందినీని పెళ్లి చేసుకోవాల్సిందిగా తన కుమారుడ్ని కోరాడని, అందుకు తిరస్కరించడంతో భౌతికదాడికి కూడా పాల్పడినట్టు బాధిత కుటుంబం ఆరోపించింది. తుపాకీ ఎక్కుపెట్టి తనతో బలవంగా తాళి కట్టించారని గౌతమ్ వాపోయాడు. నిందితులపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తనకు ఈ పెళ్లి అసలు ఇష్టం లేదని చెప్పాడు. ఇటీవల పట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. ఆర్మీ ఉద్యోగికి లఖీసరాయ్ అమ్మాయితో చేసిన 'బలవంతపు పెళ్లి'ని రద్దుచేసిన విషయాన్ని గుర్తుచేశాడు. 'న్యాయమూర్తి ఎదుట ఉపాధ్యాయుడు వాంగ్మూలాన్ని రికార్డ్ చేస్తాం.. మేము అమ్మాయి బంధువులతో కూడా మాట్లాడుతున్నాం' అని పటేపూర్ పోలీస్ స్టేషన్ అదనపు ఇంఛార్జ్ హసన్ చెప్పారు.

ప్రతిష్ఠాత్మక నాప్ కాన్- 2023 25వ జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ నోవోటెల్ హోటల్‌లో నవంబరు 30 ప్రారంభమైంది. ఇండియన్ ఛెస్ట్ సొసైటీ, నేషనల్ కాలేజీ ఆఫ్ ఛెస్ట్ ఫిజీషియన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల సదస్సును ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, శ్వాసకు, ఆరోగ్యానికి సంబంధించిన సుదర్శన క్రియా యోగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ప్రారంభించారు. 'ఊపిరితిత్తుల పునరుజ్జీవం ద్వారా కొత్త జీవితం' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో సదస్సు కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఆర్. విజయకుమార్, పద్మశ్రీ డాక్టర్ ఫారుఖీ, పద్మశ్రీ డాక్టర్ కిషన్, ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ రణ్ దీప్ గులేరియా, డాక్టర్ దీపక్ తల్వారా, డాక్టర్ గౌతమ్ భగత్, డాక్టర్ ఎస్. ఎన్ రావు మొదలైన ప్రముఖ జాతీయ శ్వాసకోశ వైద్య నిపుణులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్యులు మానవాళికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సాధారణంగా మనం అంతగా పట్టించుకోని శ్వాస, అనేక లయలలో మన భావావేశాలతో సంబంధం కలిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శ్వాసకు గల ప్రాధాన్యత శ్వాసకోశ వైద్యులకు తెలుసని, కేవలం వ్యాధులను నయం చేయడం మాత్రమే కాకుండా, వ్యాధులు రాకుండా నివారించే విషయంలో వారు కీలకపాత్ర పోషించాల్సి ఉందని గురుదేవ్ అభిప్రాయపడ్డారు. మన ఆలోచనలు, భావాలను మనం శ్వాసించే విధానం ఎలా ప్రభావితం చేయగలదో వివరిస్తూ... భారతీయ యోగ సాధకులు పాటించి, వివరించిన శ్వాస

# హెచ్‌ఐసీసీ ప్రారంభం




ప్రక్రియలపై అధ్యయనాలు చేయాలని, సామాన్య ప్రజలు మరింత బాగా శ్వాస తీసుకునేందుకు సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా నిపుణులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. మనం ధ్యానం చేసేటప్పుడు మన శ్వాస ఏవిధంగా మెత్తనై, దీర్ఘంగా మారుతుందో వివరించారు. 'మన రెండు నాసికా రంధ్రాల ద్వారా పీల్చుకునే గాలి ఒకే విధంగా ఉండదు' అని సూచిస్తూ ఆయన, కుడి నాసిక మన జీవక్రియకు, ఎడమ నాసిక ధ్యానానికి సంబంధించి ఉంటుందని అన్నారు. శరీరంలోని వివిధ భాగాలలో వివిధ అనుభూతులు స్థిరపడతాయని, వాటిని నియంత్రించి, చెడు భావావేశాలను తొలగించి, మంచి అనుభూతులను పెంపొందించేందుకు శ్వాస మనకు సహాయపడుతుందని శ్రీశ్రీ రవిశంకర్ వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెలంగాణ నృత్యరూపకం పేరిణి నాట్యం, పేరిణి లాస్యం ఆహుతులను అలరించాయి. కార్యక్రమానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కామినేని ఆసుపత్రి శ్వాసకోశ విభాగాధిపతి డాక్టర్ శుభకర్ కంది మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్య నిపుణులను, అధ్యయన కర్తలను ఒకదగ్గరకు చేర్చేందుకు ఈ నాప్ కాన్ 2023 వేదిక ఉపయోగపడిందని తెలిపారు. 'శ్వాసకోశ విజ్ఞానంలోని సరికొత్త విషయాలను పంచుకుని, సమన్వయం ద్వారా ప్రగతి సాధించేందుకు ఉద్దేశించిన ఈ సదస్సుకు 65 దేశాల నుంచి 3000కుపైగా వైద్యులు, పరిశోధకులు హాజరయ్యారు. 108 శాస్త్ర విజ్ఞాన చర్చలు ఇక్కడ జరగనున్నాయి' అని ఆయన తెలిపారు.

# యూకేలో అదృశ్యమైన భారత విద్యార్థి కథ విషాదాంతం



విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి.. మంచి ఉద్యోగం సాధించాలని కలలుగన్న ఓ రైతు కుటుంబానికి చెందిన యువకుడు తన కల నెరవేర కుండానే ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయాడు. గత నెల యూకేలో మిస్సైన భారత యువకుడు.. లండన్‌లోని థేమ్స్ నదిలో శవంగా కనిపించాడు. దీంతో తమ కుమారుడు ప్రయోజకుడైతే చూసి సంతోషపడాల్సిన తల్లిదండ్రులు తీవ్ర శోకంలో మునిగిపోయాయి. దేశం కాని దేశంలో అతడు చనిపోవడం వారికి గుండెకోత మిగిల్చింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్యకు వెళ్లి.. గత నెలలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి కథ విషాదాంతమైంది. 23 ఏళ్ల మిత్ కుమార్ పటేల్ లండన్‌లోని థేమ్స్ నదిలో శవమై తేలాడు. మిత్ మృతదేహాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్‌కు చెందిన మిత్ కుమార్ పటేల్ ఉన్నత చదువుల కోసం సెప్టెంబరులో బ్రిటన్‌కు వెళ్లాడు. నవంబర్ 20 నుంచి షెఫీల్డ్ హాలమ్ యూనివర్సిటీలో చేరాల్సి ఉండగా.. అమెజాన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం కూడా సంపాదించాడు. ఈ క్రమంలో నవంబరు 17న వాకింగ్ కోసం వెళ్లిన మిత్.. ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అతడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 21న తూర్పు లండన్ కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలోని థేమ్స్ నదిలో అతడి మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. కానీ, ఈ మృతి అనుమానా స్పదంగా లేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో మిత్‌కుమార్ బంధువులు ఆన్‌లైన్‌లో విరాళాల సేకరణ ప్రారంభించారు. మిత్ బంధువు పార్థ్ పటేల్ గతవారం గో ఫండ్‌లో విరాళాల సేకరణ ప్రారంభించగా.. ఇప్పటి వరకూ 4,500 పౌండ్లకుపైగా సమకూరాయి. గ్రామీణ ప్రాంతంలో నివసించే ఓ రైతు కుటుంబానికి చెందిన మిత్ ఉన్నత చదువుల కోసం యూకే వచ్చి నవంబరు 17న అదృశ్యమయ్యాడు.. నవంబరు 21 అతడు లండన్ కానరీ సమీపంలో శవమై కనిపించా డు.. ఇది మాకు చాలా బాధాకరం.. కాబట్టి, మేము ఆ కుటుంబానికి సహాయం చేయడానికి నిధుల సేకరణ చేయాలని నిర్ణయించుకున్నాం.. అతడి మృతదేహాన్ని కూడా భారతదేశానికి పంపాం' అని పార్థ్ అన్నారు. సేకరించిన నిధులను భారతదేశంలోని విద్యార్థి కుటుంబానికి సురక్షితంగా బదిలీ చేస్తామని చెప్పారు.

# మీ అబ్బాయికి ఈ పేరు పెడితే మహారాజే

మన దేశాన్ని ఎందరో మహారాజులు పాలించారు. భారతదేశం ఒకప్పుడు అనేక సామ్రాజ్యాల సమూహం. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు దేశంలోని అనేక ప్రాంతాలను తమ రాజధానులుగా చేసుకొని పరిపాలన సాగించారు. మీరు కూడా చాలా మంది ధైర్యవంతులు, వీరులైన రాజుల కథలను వినే ఉంటారు. ఎంతోమంది రాజులు, యోధులు మన దేశం గర్వించేలా పాలన చేశారు. మీ అబ్బాయికి భారతదేశంలోని గొప్ప రాజుల పేరు పెట్టాలనుకుంటే.. మీరు సరైన చోటుకు వచ్చారు. భారతదేశం గర్వించదగ్గ పాలన చేసిన గొప్ప రాజుల పేర్లు మీ కోసమే. అశోక చక్రవర్తి గురించి ఎవరికి తెలియదు చెప్పండి? అశోకుడు భారతదేశ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడారు. అశోకుడు బౌద్ధమత వ్యాప్తికి కృషిచేస్తూనే పరిపాలన పట్ల శ్రద్ధవహించాడు. మీ అబ్బాయికి గొప్ప పాలకుడైన అశోక పేరు పెట్టవచ్చు. దేవధర్మం అనే పేరు మీద దేవ్ అని పెట్టవచ్చు. దేవధర్మం మౌర్య సామ్రాజ్యం 7వ చక్రవర్తి. దేవధర్మం నీతిమంతుడు, న్యాయవంతుడు, శక్తివంతుడు, దయగలవాడు.

మీరు మీ అబ్బాయికి ముస్లిం పేరు కోసం చూస్తున్నట్లయితే, జహంగీర్ అనే పేరు బాగుంటుంది. ఈ రోజుల్లో ఇలాంటి పౌరాణిక పేర్లు బాగా నచ్చుతున్నాయి. జహంగీర్ 1605 నుంచి 1627 వరకు భారతదేశాన్ని పాలించాడు. జహంగీర్ అంటే ప్రపంచం మొత్తాన్ని పాలించేవాడు అనే అర్థం వస్తుంది. మీ అబ్బాయికి జై అనే పేరు చాలా బాగుంటుంది. క్రీ.శ.641 నుంచి 673 వరకు జయసింహ రాజు భారతదేశాన్ని పరిపాలించాడు. జై పేరు అంటే విజేత అని అర్థం వస్తుంది. మీ అబ్బాయి పేరు 'మా'తో మొదలవ్వాలంటే.. మాధవ్ అనే పేరు నప్పుతుంది. శ్రీకృష్ణుడిని మాధవ అని కూడా పిలుస్తారు. పీష్వా మాధవరావు క్రీ.శ.1774 నుంచి క్రీ.శ.1795 వరకు పరిపాలించాడు. మాధవ అంటే తేనె వంటి మధురమైనది.





ఉత్తర భారతదేశంలో చివరి భాగంలో ఈ రాజు పేరు చాలా ప్రసిద్ధి గాంచింది. పృథ్వీరాజ్ చౌహాన్ ధైర్యానికి మారు పేరు. ఈయన సుమారు 1177లో సింహాసనాన్ని అధిష్టించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పృథ్వీరాజ్ అనే పేరు మీ అబ్బాయికి చాలా బాగుంటుంది. మీ అబ్బాయికి మహారాజ్ విక్రమాదిత్య పేరు కూడా పెట్టొచ్చు. ఈ పేరును కుదించి విక్రమ్ పేరును ఎంచుకోవచ్చు. విక్రమాదిత్యుడు క్రీ.శ.655 నుంచి 680 వరకు పరిపాలించాడు. విక్రమ్ అనే పేరు శౌర్యానికి చిహ్నం అని అర్థం. హర్షవర్ధనుడు భరతమాత మేటి పుత్రులలో ఒకడైన భారతదేశ చక్రవర్తి. హర్షవర్ధనుడు మహా చక్రవర్తి, ధీర వీర సైన్యధిపతి, సహిత్య కాలాభిమాని, నాటక కర్త మహనీయ, గుణసంపన్నుడు, ఆకర్షనీయమైన వ్యక్తి. మీ అబ్బాయికి హర్షవర్ధన్ అనే పేరు చాలా బాగుంటుంది.





# బరువు తగ్గాలని రాత్రి పూట తింటున్నారా..



ఇడ్లీ, దోశ అనగానే చాలా మంది ఉదయాన్నే తింటారు. అయితే, రాత్రి హెవీగా తినకుండా కొంతమంది వీటిని తింటారు. ఇలా తినడం మంచిదేనా తెలుసుకోండి. సాధారణంగా, ఇడ్లీ, దోశలను పులియబెట్టిన పిండితో చేస్తారు. అయితే, పులియబెట్టిన ఫుడ్స్ జీర్ణశక్తికి మంచివే. మరి వీటిని రాత్రి తీసుకోవడం మంచిదేనా తెలుసుకోండి. దీని వల్ల నిజంగా బరువు తగ్గుతారా.. రాత్రుళ్ళు తింటే బరువు తగ్గుతారా.. ఏం జరుగుతుంది. ఎవరు వీటిని తీసుకోకూడదు. పూర్తి వివరాలు తెలుసుకోండి.

పులియబెట్టిన ఫుడ్స్ జీర్ణశక్తిని పెంచి పేగు ఆరోగ్యాన్ని, జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా ఉత్పత్తిని పెంచుతాయి. వీటి వల్ల ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. వీటిలో ఎక్కువగా పీచు పదార్థాలు ఉంటాయి. అయితే, ఉదయాన్నే తీసుకోవడం మంచిదే. కానీ, రాత్రి తీసుకోవడం అంత మంచిది కాదు. ఇండియాలోని ప్రముఖ డైటీషియన్లలో డాక్టర్ డింపిజుంగడా తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్ వేదికగా వీడియోను పోస్ట్ చేశారు. అందులో రాత్రి ఈ పులియబెట్టిన ఫుడ్స్ తీసుకోవద్దని చెబుతున్నారు. ముఖ్యంగా కొంతమంది తీసుకోకపోవడమే మంచిది.




సాధారణంగా గర్భిణీలు, పాలిచ్చేవారు కూడా రాత్రుళ్ళు పులియబెట్టిన ఆహారాన్ని తీసుకోకూడదు. గర్భధారణ సమయంలో కడుపు అసౌకర్యంగా ఉంటుంది. పెరుగు, పనీర్ వంటి వాటికి దూరంగా ఉండాలి. అదే విధంగా, పాలిచ్చే తల్లులు దూరంగా ఉండాలి. ఎందుకంటే, తల్లికి కడుపునొప్పికి వస్తే పిల్లలకి కూడా వస్తుంది. బీపి ఉన్నవారు.. సాధారణంగా పులియబెట్టిన ఆహారాల్లో ఎక్కువగా ఉప్పు ఉంటుంది. అలాంటప్పుడు రక్తపోటు ఉన్నవారు వీటిని తీసుకోకపోవడమే మంచిది. వీటిని తతీసుకోవడం వల్ల రక్తపోటు అందుబాటులో ఉంటుంది. ఇతర అనారోగ్య సమస్యల్ని తగ్గించవచ్చు. కొందరు తరచుగా ఫుడ్ అలర్జీలతో బాధపడతారు. అలాంటి వారు రాత్రి పూట వీటిని తీసుకోవకపమేవడమే మంచిది. అలాంటి వారు ఈ ఫుడ్స్ తీసుకుంటే అజీర్ణం, తలనొప్పి వంటి సమస్యలతో బాదపడతారు. కొంతమందికి జీర్ణ సమస్యలు ఉంటాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపు ఉబ్బరం ఉన్నవారు రాత్రుళ్ళు పులియబెట్టిన ఫుడ్స్‌కి దూరంగా ఉండాలి. దోశ, ఇడ్లీ, కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యల్ని కలిగిస్తాయి. కాబట్టి, జీర్ణ సమస్యలు ఉన్నవారు దోశ, ఇడ్లీలను తీసుకోవకపోవడమే మంచిది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# త్వరగా బరువు తగ్గుతారు

కలబందలో మేలైన ఔషధ మొక్క. సాధారణంగా కలబందను సౌందర్య ఉత్పత్తుల తయారీకి, కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. కలబందలో విటమిన్ ఎ, సి, ఇ, బి1, బి2, బి3, బి6, బి12, ఫోలిక్ యాసిడ్, 18 రకాల అమైనో యాసిడ్స్, కాల్షియం, క్రోమియం, సెలెనియం, మెగ్నీషియం, జింక్, సోడియం, ఇనుము, పొటాసియం, కాపర్, మాంగనీస్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. కలబంద బరువు తగ్గించడానికీ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్స్‌ని బయటకు పంపి, శరీరాన్ని శుభ్రపరుస్తాయి. శరీరంలో టాక్సిన్స్ తొలగితే.. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది, పోషకాలను గ్రహిస్తుంది. ఈ ప్రక్రియ త్వరగా బరువు తగ్గడానికి తోడ్పడుతోంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. కలబందను ఎలా తీసుకోవాలో ఈ స్టోరీలో చూసేయండి.

నిమ్మతో ఇలా తీసుకోండి.. రెండు చెంచాల కలబందని ఒక గ్లాసు నీళ్లలో, మూడుచెంచాల నిమ్మరసంతో కలిపి రోజూ ఉదయం పరగడుపున తీసుకోవాలి. ఇది తాగాక గంట వరకూ ఇంకేమీ తీసుకోకూడదు. అలా చేస్తే శరీరంలో ఉన్న మలినాలు తొలగిపోతాయి. పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఇది తాగితే త్వరితగతిన ఉపశమనం పొందవచ్చు. రోజూ ఒక గ్లాసు నీటిలో రెండు చెంచాల కలబంద రసాన్ని మాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

అల్లం, కలబంద కలిపి తీసుకుంటే.. సులభంగా బరువు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు. మీరు వెయిట్ లాస్ అవ్వాలనుకుంటే.. కలబంద గుజ్జుని అల్లంతో కలిపి రోజూ ఒక గ్లాసు మధ్యాహ్నం పూట తీసుకోండి. అల్లంలోని యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఒత్తిడిని అదుపుచేస్తాయి. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి శరీరంలో తేమ నిల్వ ఉండేలా చేస్తాయి. ఈ గుణాలన్నీ కలబందతో కలిసినప్పుడు శరీరంలోని కొవ్వును సులభంగా కరిగిస్తాయి.





కమలా, స్ట్రాబెర్రీతో.. స్ట్రాబెర్రీలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని మలినాలను తొలగిస్తాయి. కమలాలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇదీ శరీరంలో కొవ్వు త్వరగా కరిగేలా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. కమలా రసంతో, కలబంద గుజ్జు, స్ట్రాబెర్రీ కలిపి తీసుకోండి. ఈ జ్యూస్ షుగర్ పేషెంట్స్ కూడా తీసుకోవచ్చు.



# మొటిమల సమస్యకు చెక్



పెసర పప్పు మన ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో సహాయపడుతుంది. ఆయుర్వేదంలో పెసర పప్పును.. 'క్వీన్ ఆఫ్ పల్సెస్ అని అంటారు. పెసర పప్పులో ప్రోటీన్, పొటాషియం, ఐరన్, విటమిన్–బి6, నియాసిన్, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఫ్లేవనాయిడ్‌లు, ఫినోలిక్ యాసిడ్స్, ఆర్గానిక్ యాసిడ్స్, అమైనో యాసిడ్స్, కార్బోహైడ్రేట్స్, లిపిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. దీన్ని తరచు మన ఆహారంలో తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. పెసర్ పప్పుతో.. ఆరోగ్య ప్రయోజనాలే కాదు.. సౌందర్యాన్ని రెంట్టింపు చేసే గుణాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. పెసర పప్పులో పప్పులో యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మసమస్యలను దూరం చేస్తాయి, మన అందాన్ని రక్షిస్తాయి. మీ బ్యూటీ కేర్‌లో పెసరపప్పు ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. ప్రకాశవంతమైన చర్మం పొందడానికి.. పొట్టు ఉన్న పెసర పప్పుని నాలుగు టీస్పూన్లు తీసుకుని రెండు గంటలు నానబెట్టి పేస్టు చేయాలి. ఈ పేస్టులో టీస్పూను ఆరెంజ్ పీల్ పొడి, టీస్పూను గంధం పొడి వేసి మిక్స్ చేయాలి. ఈ పేస్టుని ముఖానికి పూతలా వేసి పదినిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత కొద్దిగా నీటితో తడిచేసి మర్దన చేసి కడిగేయాలి. వారానికి మూడు సార్లు ఈ ప్యాక్ వేసుకుంటే ముఖం కాంతిమంతంగా, ప్రకాశవంతంగా మెరుస్తుంది.

డ్రై స్కిన్ ఉంటే.. మీరు డ్రై స్కిన్ కారణంగా బాధపడుతుంటే.. పెసరపప్పు ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఈ ప్యాక్ రెడీ చేసుకోవడానికి.. రాత్రంతా పెసరపప్పును పచ్చిపాలలో నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, నానబెట్టిన పప్పును గ్రైండ్ చేసి పేస్ట్ లా చేసి.. మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 15 నిమిషాలపాటు ఆరనిచ్చి.. చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖం మృదువుగా మారుతుంది.

మొటిమలకు చెక్ పెట్టండి.. పెసరపప్పు.. చర్మంలోని రంధ్రాలలోని మురికి, నూనె తొలగిస్తుంది. మీరు మొటిమలు, బ్రేక్ అవుట్స్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే.. ఈ ప్యాక్ కచ్చితంగా వేసుకోండి. మీరు చేయాల్సిందల్లా పెసరపప్పును రాత్రంతా నీళ్లలో నానబెట్టండి. మరుసటి ఉదయం పేస్ట్ చేసుకోండి. ఈ పేస్ట్‌లో కొద్దిగా నెయ్యి వేసి మిక్స్ చేయండి. ఈ పేస్ట్‌తో ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఫేషియల్ హెయిర్ తొలగుతుంది.. ఫేషియల్ హెయిర్ తొలగించడానికి.. ఈ పెసరపప్పు ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఫేషియల్ హెయిర్ తొలగించుకోవడానికి.. రాత్రంతా పెసరపప్పును నీళ్లలో నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం దీన్ని పేస్ట్‌లా రుబ్బుకోండి. దీనిలో నారింజ తొక్కల పొడితో పాటు కొంచెం గంధపు పొడి వేసి మిక్స్ చేసుకోండి. దీనిలో కొంచెం పాలు కూడా వేసుకోవచ్చు. ఈ మిశ్రమంతో ముఖాన్ని మసాజ్ చేసుకోండి. వారానికి రెండు మూడు సార్లు ఇలా చేస్తే.. ఫేషియల్ హెయిర్ తొలగుతుంది.

టాన్ తొలగించండిలా.. సన్‌టాన్.. ఎక్కువగా ఇబ్బంది పెట్టే సౌందర్య సమస్యల్లో ఇదీ ఒక్కటీ. పెసరపప్పును రాత్రంతా నానబెట్టి, ఆపై పేస్ట్ లా రుబ్బుకోవాలి. పేస్ట్‌లో కొద్దిగా పెరుగు వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని టాన్ ఉన్న ప్రదేశాల్లో రాయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి.

# జీర్ణ సమస్యలు దూరం అవుతాయి..!



క్రానిక్ ఇన్‌డైజషన్.. దీన్నే ఫంక్షనల్ డైస్పెప్సియా అని కూడా పిలుస్తారు. క్రానిక్ ఇన్‌డైజషన్ కారణంగా పొత్తికడుపు ఎగువభాగంలో నిరంతరం నొప్పి, అసౌకర్యంతో కూడిన జీర్ణ రుగ్మత వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీర్ఘకాలిక అజీర్తి వల్ల.. ఉబ్బరం, వికారం, కొంచెం తిన్నా కడుపు నిండిన భావన వంటి లక్షణాలూ ఉంటాయి. క్రానిక్ ఇన్‌డైజషన్ రావడానికి అనేక కారణాలు ఉంటాయి.. ఇది మల్టిఫ్యాక్టోరియల్ అని అంటారు. హెలికోబాక్టర్ పైలోరీ ఇన్ఫెక్షన్, అసాధారణ కడుపు చలనశీలత, కడుపులో యాసిడ్స్ ఎక్కువగా విడదల కావడం వంటి కారణాల వల్ల క్రానిక్ ఇన్‌డైజషన్ ఎదురయ్యే అవకాశం ఉంది. కొన్ని మూలికలు జీర్ణ సమస్యలకు చెక్ పెట్టడానికి, కడుపు సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నా రు. ఈ మూలికలు కడపు ఉబ్బరం, వికారం వంటి లక్షణాలను తగ్గించడానికి సహాయపడతాయి. ఇవి క్రానిక్ ఇన్‌డైజషన్ రావడానికి అంతర్లీన కారణాలను పరిష్కరించకపోవచ్చు, కానీ దీని లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తాయి. మీరు క్రానిక్ ఇన్‌డైజషన్‌తో బాధపడుతుంటే.. మీకు ఉపశమనం ఇవ్వడానికి పుదీనా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. పుదీనా జీర్ణవాహిక కండరాలను సడలిస్తుంది, అజీర్తిని తగ్గిస్తుంది. పూదీనాను మీ వంటల్లో చేర్చుకోవచ్చు. దీన్ని హెర్బల్ టీ గా చేసుకుని తీసుకోవచ్చు. ఈ టిప్స్ ఫాలో అయితే.. టెన్షన్ తలనొప్పి మాయం..! అల్లం.. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది వికారం తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వంటలో తాజా అల్లం ఉపయోగించండి లేదా అల్లం టీ తయారు చేసుకుని తాగండి. చామంతి టీ.. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఈ టీ తరచూ తాగితే.. అజీర్ణం, కడుపులో అసౌకర్యాన్ని దూరం చేస్తుంది. సోంపు.. సోంపు చాలా రుచిగా ఉండటమే కాదు ఔషధ గుణాలను కలిగి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. 100 గ్రాముల సోంపులో 40 గ్రా. పీచు ఉంటుంది. ఇది ఆహారం అరుగుదలకు తోడ్పడుతుంది. జీర్ణ సంబంధ సమస్యలతో బాధపడేవారు ఆహారం తీసుకున్న తర్వాత దీన్ని తింటే ఉపశమనం లభిస్తుంది.

ఉదయం న్యూస్



# ఓపెన్ అయిపోయిన ఐశ్వర్యరాయ్





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ బచ్చన్, భారత క్రికెటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసలు కురిపించింది. కోహ్లీ ఆటలో కనిపించే పట్టుదల, ఆగ్రహం, ఫోకస్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఆమె వ్యాఖ్యానించింది. ఈ క్లిప్పింగ్‌ని సోషల్మీడియాలో వైరల్ చేస్తోన్న కోహ్లీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అయిపోతున్నారు. ప్రపంచ సుందరి అయిన ఐశ్వర్యరాయ్‌తో కూడా తమ అభిమాన క్రికెటర్ ప్రశంసలు అందుకున్నాడంటూ కాలర్ ఎగరేస్తున్నారు. ఐశ్వర్యరాయ్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మ్షారాయి.

ఫార్మాట్ ఏదైనా రికార్డులు క్రియేట్ చేయడమే రన్ మెషీన్ కోహ్లీ పని. ఆటతీరుతో కాదు తన ఎక్స్‌ప్రెషన్స్‌తో కూడా చాలామంది అభిమానులను సొంతం చేసుకున్నాడీ లెజెండ్. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సహచర బ్యాట్స్‌మెన్‌ని ప్రోత్సహిస్తూ పరుగులు రాబట్టే కోహ్లీ... ఫీలింగ్ సమయంలో మైదానంలో చిరుతలా కదులుతూ ఉంటారు. వికెట్ పడగానే అతడు చేసుకునే సెలబ్రేషన్స్ భలే ఆకట్టుకుంటుంటాయి. కఠిన సమయాల్లో కనబరిచే ఆవేశం ఎంతోమందికి ఇష్టం. అందుకే సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు అందరూ కోహ్లీకి అభిమానులే. తాజాగా ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ కూడా కోహ్లీపై తనకున్న అభిమానాన్ని చాటుకుంది. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐశ్వర్యరాయ్... కోహ్లీ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. 'విరాట్ కోహ్లీ ఆగ్రెసివ్ ఆటశైలి నాకు చాలా ఇష్టం. తనకు క్రికెట్ పట్ల ఉన్న అభిరుచి, పట్టుదల, ఆటపై చూపించే ఫోకస్ నిజంగా ప్రశంసనీయం' అని కొనియాడింది ఐశ్వర్య. ఇందుకు సంబంధించి క్లిప్పింగ్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా కోహ్లీ ఫ్యాన్స్ ఆ వీడియో తెగ వైరల్ చేస్తున్నారు. క్రికెట్ కింగ్ అయిన కోహ్లీని ఎవరైనా ఇష్టపడాల్సిందేనని కొందరు కామెంట్ చేస్తుండగా.. ఐశ్వర్యరాయ్ ఎలాంటి దాపరికాలు లేకుండా కోహ్లీ గురించి తన మనసులోని మాట బయటపెట్టడం అభినందనీయమని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

2017లో ముంబయిలో జరిగిన కోహ్లీ, అనుష్క వివాహ రిసెప్షన్ వేడుకలో ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్‌తో కలిసి హాజరైంది. ఈ సందర్భంగా ఆమె మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన లెహంగా ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2020లో కోవిడ్ సహాయ నిధుల కోసం నిర్వహించిన 'ఐ ఫర్ ఇండియా' వర్చువల్ కాన్సర్ట్‌లో విరాట్ కోహ్లీ, ఐశ్వర్యరాయ్ పాల్గొన్నారు.

# కిచ్చా సుదీప్‌తో సీక్రెట్ రిలేషన్ షిప్..



నేచురల్ స్టార్ నాని ఇప్పుడు 'హిట్ 3' సక్సెస్ జోష్ లో ఉన్నారు. మేడే సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబడుతోంది. రెండు రోజుల్లోనే రూ. 60 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించినట్లుగా మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేసారు. ఈ సంగతి అటుంచితే నానికి కన్నడ హీరో కిచ్చా సుదీప్ కి మంచి సాన్నిహిత్యం ఉందనే విషయం తెలిసిందే. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తమ రిలేషన్ పై నాని షాకింగ్ కామెంట్స్ చేసారు.

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఈగ' సినిమాలో కిచ్చా సుదీప్, నాని కలిసి నటించారు. 2012లో వచ్చిన ఈ చిత్రం ఎంత పెద్ద హిట్టయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పటి నుంచీ సుదీప్ – నానిల మధ్య ఫ్రెండ్ షిప్ ఏర్పడింది. ఇద్దరూ తరచుగా కలుసుకుంటూ ఉంటారు. నాని బెంగుళూరు వెళ్తే సుదీప్ ని కలుస్తాడు.. సుదీప్ హైదరాబాద్ లో ఉంటే నానిని మీట్ అవుతాడు. 'హిట్ 3' ప్రమోషన్స్ లో భాగంగా నాని ఇటీవల బెంగుళూరు వెళ్లారు. ఈ సందర్భంగా ఓ కన్నడ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు.

"కిచ్చా సుదీప్, నాని మధ్య సీక్రెట్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ ఉందనే ఓ రూమర్ ఉంది. దీనిపై ఏమంటారు?" అని యాంకర్ ప్రశ్నించాడు. నాని స్పందిస్తూ "దురదృష్టవశాత్తు ఇది నిజమే" అని అన్నారు. ఇద్దరి మధ్య లవ్ ఉందా? ఎఫైర్ ఉందా? అని అడిగితే.. అవును ఉందని జవాబిచ్చారు. సుదీప్ భార్య ప్రియాతో సహా మిగతా అందరికీ ఈ విషయం తెలుసని, తమది ఓపెన్ రిలేషన్ షిప్ అని నాని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గతంలో సుదీప్ ని కూడా ఇదే విషయం మీద ప్రశ్నించారు. "తెలుగు సినిమా యాక్టర్ నాని తరచుగా సుదీప్ ని కలవడానికి బెంగుళూరు వస్తున్నాడు. ఇద్దరి మధ్య లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ నడుస్తోందని అంటున్నారు. నిజమేనా?" అని యాంకర్ ప్రశ్నించగా.. "నేను హైదరాబాద్ వెళ్ళినప్పుడు అతన్ని కలుస్తాను. అతను ఇక్కడికి వచ్చినప్పుడు నన్ను కలుస్తాడు" అని సుదీప్ సమాధానమిచ్చారు. రీసెంట్ గా నాని చెప్పిన వీడియో క్లిప్పింగ్ కి సుదీప్ ఇంటర్వ్యూని జోడించి వైరల్ చేస్తున్నారు.

# 'పెద్ది'లో ఐటెమ్ సాంగ్?..




రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'లో ప్రముఖ నటి శ్రీలీల ఐటెం సాంగ్‌లో నటించనుందని టాలీవుడ్ వర్గాల్లో గాసిప్ చక్కర్లు కొడుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఐటెం సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారని, అయితే ఆమె ఇంకా అంగీకారం తెలపలేదని సమాచారం. ప్రస్తుతం ఈ వార్తపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇది నిజమా లేదా అన్న అనుమానాలు నెలకొన్నాయి.

పాత సినిమాలల్లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ప్రత్యేకంగా నటీమణులు ఉండేవారు. జ్యోతిలక్ష్మి, జయమాలిని, అనురాధ, సిల్క్‌స్మిత, ఆల్ఫొన్సా.. ఇలా ఎంతోమంది ఐటెం గర్ల్స్ తెలుగు సినీ ప్రేక్షకుల్ని తమ అందచందాలు, డ్యాన్సులతో అలరించారు. ఆ తర్వాత బాలీవుడ్ తారలు, ఫారిన్ అమ్మాయిలతోనూ కొన్ని సాంగ్స్ చేయించారు. అయితే కాలం మారడంతో ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్లు కూడా ఐటెం సాంగ్స్‌కి సై అంటున్నారు. ప్రేక్షకుల టేస్ట్‌కి అనుగుణంగా దర్శక నిర్మాతలు కూడా వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'పుష్ప' మూవీలో ఊ అంటావా మావ.. ఊ ఊ అంటావా మావా.. అంటూ సమంత అల్లు అర్జున్‌తో చిందులేస్తే జనాలు ఎగబడి చూశారు. అప్పటివరకు హోమ్లీ పాత్రలు, గ్లామర్ రోల్స్ చేసే సమంత ఐటెం సాంగ్ చేస్తుందంటే జనాలు నోరెళ్లబెట్టారు. తీరా సాంగ్‌లో దుమ్ములేపి ఆ చిత్ర విజయంలో కీరోల్ ప్లే చేసింది. ఇక 'పుష్ప 2'లో కిస్సిక్ అంటూ శ్రీలీల కూడా సందడి చేసింది. అయితే సమంత చూపించిన గ్రేస్ అండ్ హాట్‌నెస్‌లో సగం కూడా శ్రీలీల మ్యాచ్ చేయలేకపోయిందని చాలామంది పెదవి విరిచారు. హీరోయిన్లతో ఐటెం సాంగ్స్ చేసే ట్రెండ్‌కి మంచి రెస్పాన్స్ వస్తుండటంతో మేకర్స్ దానిపై ఫోకస్ పెట్టారు. రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది'లోనూ మంచి ఐటెం సాంగ్ ఉందట. దీనికోసం మేకర్స్ శ్రీలీలని తీసుకున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2'లో నిరాశ పరిచినా ఈ మూవీలో తన గ్రేస్, హాట్‌నెస్‌తో రెచ్చిపోవాలని శ్రీలీల ఫిక్స్ అయిందట. అటు రామ్‌చరణ్ మంచి డ్యాన్సర్ కావడంతో ఆ విషయంలో తనకి పోటీ ఇచ్చేందుకు తెగ కష్టపడుతోందట. ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఫుల్ ఎనర్జిటిక్ మాస్ పాట ప్రేక్షకులకి పూనకాలు తెప్పించేలా ఉంటుందని అంటున్నారు. శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్ కావడంతో ఇద్దరి స్టెప్పులతో థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని అంటున్నారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

'గేమ్ ఛేంజర్' నిరాశపరచడంతో 'పెద్ది'పై రామ్‌చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. రంగస్థలం తరహాలో రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టేస్తున్నాడు. ఇటీవల వదిలిన గ్లింప్స్‌లో ఆయన లుక్, పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. చివర్లో చెర్రీ కొట్టే క్రికెట్ షాట్ అయితే నెక్స్ట్ లెవల్. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు శ్రీలీల నటించిన 'రాబిన్‌హుడ్' మూవీ ఇటీవలే విడుదలైన డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె రవితేజతో 'మాస్ జాతర'లో నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక బాలీవుడ్‌లోనూ వరుస ఆఫర్లు దక్కించుకుంటూ దూకుడు మీదుంది ఈ డాక్టరమ్మ.

# ఇంట్రస్ట్ లేదు



తమిళ నటుడు అజిత్ కుమార్ తాజాగా రాజకీయాలపై స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చని, నటీనటులపై ఎలాంటి ఆంక్షలు లేవని చెప్పారు. తన స్నేహితుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. అయితే, తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చే నటులకు తాను పూర్తిగా మద్దతు ఉంటానన్నారు. వ్యవస్థలో మార్పు తేవాలన్న నమ్మకం ఉన్నవారెవరికైనా విజయం లభించాలని ఆకాంక్షించారు అజిత్.

తమిళనాడులో రాజకీయాలకు, సినీ రంగానికి అవినాభావ సంబంధముంది. సినీ రంగం నుంచి వచ్చి ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత ముఖ్యమంత్రులై ఆ రాష్ట్రానికి దశాబ్దాల పాటు సేవలందించారు. సూపర్‌స్టార్ రజినీకాంత్ కూడా రాజకీయాల్లో వస్తానని ఫ్యాన్స్‌ని ఊరించి ఊరించి చివరికి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తాజాగా నటుడు విజయ్ సొంత పార్టీ పెట్టుకుని 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలోనే స్టార్ అజిత్ పొలిటికల్ ఎంట్రీలపైనా చర్చ జరుగుతూ వస్తోంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆమె వారసురాలిగా అజిత్ అన్నాడీఎంకే పగ్గాలు చేపట్టనున్నాడంటూ అప్పట్లో వార్తలొచ్చినా అది జరగలేదు. ఓవైపు సినిమాలు, మరోవైపు కారు రేసులతో అజిత్ తీరిక లేకుండా గడుపుతున్నాడు. సినీ రంగంలోకి వచ్చి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడిన అజిత్ రాజకీయాపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావొచ్చని.. ఇందులో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవన్నా అజిత్ కుమార్. తన మిత్రుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం సాహసోపేతమైన నిర్ణయన్న అజిత్... తనకు మాత్రం రాజకీయాల్లోకి రావాలన్న ఆశ లేదన్నారు. రాజకీయాల్లోకి వెళ్లాలనుకునే నటులకు తాను మద్దతు ప్రకటిస్తానని అన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురాగలననే నమ్మకం ఉన్నవారు ఎవరైనా సరే విజయం సాధించాలని కోరుకుంటానన్నారు. పద్మభూషణ్ అవార్డు తీసుకోవడానికి రాష్ట్రపతి భవన్‌కి వెళ్లినప్పుడు అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి తాను ఆశ్చర్యపోయానని అన్నారు అజిత్. రాజకీయ నాయకులు ఎలాంటి జీవితం గడుపుతున్నారో అప్పుడే తనకు అర్థమైందన్నారు. 140 కోట్ల జనాభా కలిసిన మనదేశంలోని విభిన్న జాతులు, మతాలు, కులాలు, భాషలకు చెందిన వారిని ఏకతాటిపై నడిపించడం కేవలం రాజకీయ నేతలకే సాధ్యమని అభిప్రాయపడ్డారు.

# అందరూ చెడ్డవారు కాకపోవచ్చు..



'ఊటీ నుంచి కోయంబత్తూరు వెళ్లాలని ఈ రోజు త్వరగా లేచాను.. సాయంత్రం షూట్ ఉందని అలానే ఫ్లైట్ పట్టుకుని హైదరాబాద్‌కు వచ్చాను.. కానీ కొన్ని కారణాల వల్ల ఆ షూటింగ్ క్యాన్సిల్ అయింది.. షూటింగ్ ఎలాగూ క్యాన్సిల్ అయింది కదా అని ఇంటికి వెళ్లాను.. ఇంట్లో చేయాల్సిన పనులు, పెండింగ్ వర్క్స్ చూసి షాక్ అయ్యాను.. షూటింగ్ ఉన్నప్పుడు ఇలాంటివేమీ గుర్తుకు రావు.. అంతా సవ్యంగానే ఉందనిపిస్తుంది..

కానీ సడెన్‌గా ఇలా షూటింగ్‌లకు గ్యాప్ వస్తే.. బ్రేక్ దొరికితే మాత్రం చేయాల్సిన పనులన్నీ గుర్తుకు వస్తాయి.. ఇక మా చెల్లి బర్త్ డే అని సాయంత్రం ఫోన్ చేశా.. అలా మాట్లాడుకుంటూ టైం గడిచిపోయిందంతే.. అలా కాలం త్వరత్వరగా గడిచిపోతోందంటే నేను మంచి లైఫ్‌ను లీడ్ చేస్తున్నాను అని అర్థం.. ఆ తరువాత కొన్ని ట్వీట్లకు రిప్లై ఇచ్చాను.. వర్కౌట్లు చేయడానికి టైం దొరకలేదు అని కార్డియో మాత్రమే చేశాను..

డిన్నర్ చేశా.. మళ్లీ మమ్మీ, చెల్లితో మాట్లాడా.. ఆ తరువాత నిద్రపోయాను.. చిన్న పిల్లలకు, అమ్మాయిలకు నేను ఓ సలహా ఇస్తున్నాను.. మీరు ఎవరితో ఫ్రెండ్ షిప్ చేస్తున్నారో కాస్త చూసుకోండి.. ఎవ్వరూ చెడ్డవారు కాకపోవచ్చు కానీ.. ఆ వ్యక్తి నీకు అంత మంచి వారు కాకపోవచ్చు.. ఈ రోజు నీ ఫ్రెండ్ కావొచ్చు.. రేపు నీ ఫ్రెండ్ కాకపోవచ్చు.. ఎవరితో ఫ్రెండ్ షిప్ చేయాలనేది జాగ్రత్తగా ఎంచుకోండి.. మీ తల్లిదండ్రుల్ని గౌరవించండి.. ఈ ప్రపంచంలో మనల్ని ఎక్కువగా ప్రేమించేది వాళ్లే.. వారి మాటలను గౌరవించండి.. పాటించండి.. వారిని, వారి ప్రేమను లైట్ తీసుకోకండి.. వారిచ్చే సలహాలతో ముందుకు వెళ్లండి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మిక ఫుల్ స్వింగులో దూసుకుపోతోంది. పుష్ప 2, యానిమల్, ఛావా అంటూ రష్మిక బాలీవుడ్‌లో దుమ్ములేపేసింది. ఇక ఇప్పుడు విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్‌లో రష్మిక హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్టు సమాచారం.

# తెరపైకి కోలీవుడ్ హీరో!



విరాట్ కోహ్లీ... ప్రపంచ క్రికెట్లో పరిచయం అక్కర్లేని పేరు. రన్ మెషీన్‌గా ప్రసిద్ధి చెందిన కోహ్లీ సృష్టించిన రికార్డులు, అన్నీ ఇన్నీ కావు. క్రికెట్ దేవుడిగా కీర్తనలు అందుకున్న సచిన్ టెండూల్కర్‌నే దాటేసి ఎవరికీ సాధ్యంకాని ఎన్నోఅద్భుతాలు చేశాడు. వన్డే క్రికెట్‌లో 50 సెంచరీలు సాధించిన ఏకైక క్రికెట్‌గా రికార్డులకెక్కాడు. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్ ఏదైనా కోహ్లీ గ్రౌండ్ దిగాడంటే దబిడిదిబిడే. ప్రపంచంలోని మేటి బౌలర్లందరినీ చితక్కొడుతూ రికార్డుల మీద రికార్డు నెలకొల్పుతూ మళ్లీ ఇలాంటి క్రికెటర్ రాబోడు అంటూ విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్‌లో కోహ్లీ రికార్డులకు కొదువలేదు. 18 ఏళ్లుగా ఒకే జట్టుకి ఆడుతున్న ఏకైక క్రికెటర్‌గానే కాదు.. అత్యధిక పరుగుల రికార్డు సైతం అతడిపైనే ఉంది. గతేడాది టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, వన్డే, టెస్టు ఫార్మాట్లతో కొనసాగుతున్నాడు.

ఇంతటి ప్రసిద్ధి చెందిన కోహ్లీ లాంటి క్రికెటర్ జీవితాన్ని బయోపిక్‌గా తీస్తే ఎంతోమందికి ఇన్స్పిరేషన్‌గా ఉంటుంది. గతంలో మహేంద్రసింగ్ సింగ్ ధోనీ బయోపిక్ మంచి విజయం సాధించగా.. ఇప్పుడు కోహ్లీ బయోపిక్ కూడా పట్టాలెక్కనుందని వార్తలొస్తున్నాయి. ఇందులో రామ్‌చరణ్ నటించనున్నాడంటూ కొంతకాలంగా ప్రచారం జరగ్గా.. ఇప్పుడు మరో హీరో పేరు తెరపైకి వచ్చింది. అతడే కోలీవుడ్ హీరో శింబు. దానికి ఓ కారణం కూడా కోహ్లీయే. తాజాగా ఓ చాట్ షోలో పాల్గొన్న విరాట్ కోహ్లీని మీకు ఇష్టమైన సాంగ్ ఏమిటి అని యాంకర్ అడగ్గా... శింబు నటించిన 'పాతు తల' సినిమాలోని 'నీ సింగం ధాన్' అని చెప్పాడు. ఆ సాంగ్ అంటే తనకు చాలా ఇష్టమని దాన్ని రిపీట్ మోడ్‌లో వింటానని చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను ఆర్సీబీ తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌ని రీషేర్ చేసిన శింబు.. 'నువ్వు నిజంగానే సింహానివి' అంటూ కోహ్లీని ఉద్దేశించి కామెంట్ చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. దీంతో విరాట్ కోహ్లీ బయోపిక్‌లో నటించేది శింబు అంటూ నెటిజన్లు వైరల్ చ్ఛ్నున్నారు. శింబు నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కమల్ హాసన్ ఇచ్చిన జాకెట్ వేసుకుని ఇన్‌స్టాలో ఫోటో షేర్ చేశాడు. ఆ లుక్ సరిగ్గా విరాట్‌లాగే ఉండటంతో.. కోహ్లీ బయోపిక్‌లో హీరో ఫిక్స్ అయిపోయాడంటూ నెటిజన్లు అంటున్నారు. మరి దీనిపై శింబు, విరాట్ ఎలా స్పందిస్తారో చూడాలి.దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న కోహ్లీ బయోపిక్ అంటే దానికుండే క్రేజే వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే చాలామంది హీరోలు ఆ బయోపిక్‌లో నటిం చేందుకు తాపత్రయపడుతున్నారు.

# రెండు రోజుల్లో ఎంత కొల్లగొట్టాడంటే?



నాని హిట్ 3 చిత్రానికి ఓ మోస్తరుగా మంచి రివ్యూలు వచ్చాయి. హిట్ 3 చిత్రానికి పర్వాలేదనే టాక్ రాగా.. రెట్రో సినిమాకు మాత్రం బిలో యావరేజ్, యావరేజ్ టాక్ వచ్చింది. ఇక రెట్రో లాంటి స్లో నెరేషన్ ఉన్న చిత్రాలు తెలుగులో ఆడటం చాలా అరుదున్న సంగతి తెలిసిందే. హిట్ 3 లాంటి మాస్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలనే ఎక్కువగా చూస్తారు. అసలే కొన్ని రోజులుగా థియేటర్లలో జనాలు లేక, రాక టాలీవుడ్ వెలవెలబోయింది. ఇక ఈ హిట్ 3 సినిమాతో జనాలు మళ్లీ థియేటర్లలో సందడి చేస్తున్నారు.

నాని హిట్ 3 చిత్రానికి మంచి ఓపెనింగ్స్ వచ్చాయని, నెంబర్ వన్ ఇండియన్ మూవీ అని కూడా పోస్టర్లో వేసుకున్నారు. డే వన్ దాదాపు 43 కోట్ల రేంజ్‌లో వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక సూర్య చిత్రానికి 45 కోట్ల రేంజ్‌లో గ్రాస్ వచ్చిందని ప్రకటించారు. రెట్రో చిత్రానికి ఎలాంటి బజ్ లేకపోయినా, టాక్ రాకపోయినా అంత ఎలా వస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. హిట్ 3 పోస్టర్‌ను చూసి రెట్రోకి కాస్త ఎక్కువ వేయాలని అలా వేసినట్టుంది అంటూ ట్రోలింగ్ చేస్తున్నారు. ఇంత వరకు అయితే రెట్రో రెండో వసూళ్లకు సంబంధించిన లెక్కల్ని అయితే బయట పెట్టలేదు.

హిట్ 2 చిత్రానికి రెండో రోజు కూడా మంచి వసూళ్లు వచ్చాయి. దాదాపు 20 కోట్ల వరకు రాబట్టింది. అలా రెండ్రోజుల్లో ఈ హిట్ 3 చిత్రం 62 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి ప్రకటించారు. చూస్తుంటే ఈ చిత్రం వీకెండ్ లోపే 90 నుంచి వంద కోట్లు కొల్లగొట్టేలా ఉంది. ఇక వచ్చే వారం కూడా పెద్ద చిత్రాలేవీ లేకపోవడంతో హిట్ 3కి మరింత కలిసి వచ్చే అవకాశం ఉంది. నాని మాత్రం ఇప్పుడు చెప్పి మరీ హిట్లు కొడుతున్నాడు. అటు నిర్మాతగా, ఇటు హీరోగా నాని దూసుకుపోతోన్నాడు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం అంటూ ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టాడు. ఇక నిర్మాతగా కోర్ట్ మూవీతో నాని మీద మరింత గౌరవం పెరిగిపోయింది. ఇప్పుడు హిట్ 3 చిత్రంలో అటు నిర్మాతగా, ఇటు హీరోగా మంచి విజయాన్ని అందుకుంటున్నాడు. ప్రస్తుతం హిట్ 3 కాస్తా బ్లాక్ బస్టర్ హిట్ రేంజ్‌లో దూసుకుపోయేట్టు కనిపిస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,